వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 8, ఫిబ్రవరి, 2023 — 16 పేజీలు

పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌దే విజయం

2 లో..

ములుగు, ప్రభాతవార్త :

కేసిఆర్ కుటుంబ పాలనను అంతం చేసి, తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో రెండవ రోజు పాదయాత్ర వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుండి మంగళవారం ప్రారంభించారు. రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి పాదయాత్ర ప్రారంభించారు.

- కేసిఆర్ కుటుంబ పాలన అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సుభిక్షం
- రాష్ట్రం లో పెత్తందారుల పాలన కొనసాగుతుంది
- కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షం
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

డీసీఎంను ఢీకొన్న కారు.. ముగ్గురు మృతి

2 లో..



జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఘటన

జనగామ, ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పొగమంచు కారణంగా ముగ్గురు కుటుంబాలను చిదిమేసింది. ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... యాదాద్రి భువనగిరి జిల్లా తిరుమలగిరికి చెందిన మిరియాల దేవేందర్‌రెడ్డి-శ్రావణి దంపతులు వారి కుమార్తె శ్రీహిత వీరు తిరుపతికి వెళ్లి సోమవారం రాత్రి కాజీపేట పద్మావతి ఎక్స్‌ప్రెస్‌రైలు దిగి బంధువుల ఇంటికి వెళ్లారని, అక్కడినుంచి కారులో హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లుతుండగా జనగామ జిల్లా పెంబర్తి సమీపానికి రాగానే కారు టైరు పేలింది.

రవి కుమార్‌ను అభినందించిన ములుగు కలెక్టర్

- పుస్తకాలను మించిన సంపద ఎక్కడ లేదు
- హగ్ ఏ బుక్ ఛాలెంజ్ వినూత్నమైన ఆలోచన
- ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

పుస్తకాల అవశ్యకతను తెలియజేస్తూ, మారుమూల పల్లెల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్న మాడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ అభినందనీయుడని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు.

16లో..

జఫర్‌గడ్, ప్రభాతవార్త :

జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలంలోని కూనూరు, రఘునాథపల్లి గ్రామాల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చేపట్టిన వైఎస్.షర్మిల పాదయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో షర్మిల కూలీలు, ప్రజలతో ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావాలంటే ప్రజలందరు దీవించాలని కోరారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. వైఎస్ఆర్ పథకాలు ఇంకా ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాయని, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, రుణమాఫీ, 108, పావులావడ్డీకే రుణాలు లాంటి పథకాలను ప్రజలు మరిచిపోలేదన్నారు.

కేసీఆర్‌కు ప్రజలు ముఖ్యం కాదు ఓట్లు ముఖ్యం..!

2 లో..

- రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు
- బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుబానికి పరిమితం
- జఫర్‌గడ్ మండలంలో కొనసాగిన వైఎస్ షర్మిల పాదయాత్ర

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్‌దే విజయం

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మల్లు రవి, గండ్ర సత్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడి పాలంపేట రామప్ప చెరువు మత్తడి నుండి కేశవాపూర్, నర్సాపూర్, సింగరకుంట పల్లె, పాపయ్య పల్లె, బండారు పల్లి గ్రామాల మీదుగా ములుగు కు చేరుకొని రోడ్ షోలో ఆయన ప్రసగించారు. పాలంపేట నుండి కాలినడకన ఆయన నరా ్సపూర్ చేరుకొని అక్కడ భోజన విరామం తీసుకొని తిరిగి పాదయా త్రను ప్రారంభించారు. మండలంలోని కేశవాపూర్ గ్రామ శివారులోని మిరప తోటలో రైతులు, కూలీలతో కలిసి మాటా ్లడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలీలు రేవంత్ రెడ్డికి, సీతక్కకు, మల్లురవికి కూలీలు తెచ్చుకున్న సద్దన్నం ముద్దలు తినిపించారు. ములుగులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గమైన కుటుంబ పాలన కొనసాగుతుందని, కేసీఆర్ పాలనను ప్రజలు త్వరలో అంతమొందిస్తారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి తన స్వప్రయోజనాలకు పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. గడిచిన ఎనిమిదేళ్లలో లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు, రుణమాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, ఎక్కడ పోయాయని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోవడం లేదని, తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసి మంత్రి పదవులు కట్టబెట్టిన కేసీఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రేవంత్ రెడ్డి అన్నారు. జనవరి 1 వ తేదీ 2024 న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, బలరాం నాయక్, సీతక్క నేతృత్వంలో ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరుకు జీవో ఇస్తామని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో అటవీ భూములు అధికంగా ఉన్నాయని, సుమారు లక్ష ఎకరాలు పోడు భూములు నిరుపేదలు సాగుచేసుకుంటున్నారని, ప్రభుత్వం వారికి పట్టాలివ్వడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోడు భూముల రైతులకు పట్టాలిస్తామని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన యూనివర్శిటీ ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఒకరి మీద ఒకరు బురదజల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలోని కొత్త మండలాలైన మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ, తెచ్చింది కాంగ్రెస్ పార్టని, కేసీఆర్‌కు విశ్వాసం లేదని అన్నారు. ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నామా కరంచంద్ గాంధీ, బైరెడ్డి భగవాన్ రెడ్డి, వంగ రవియాదవ్, ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, చింతనిప్పుల బిక్షపతి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ప్రజలు ముఖ్యం కాదు

ఓట్లు ముఖ్యం..!

(మొదటి పేజీ తరువాయి..)

ఐదేళ్లలో వైఎస్ఆర్ 46లక్షల పేద కుటుంబాలకు పక్కాఇళ్లు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి అంటే వైఎస్ఆర్ పరిపాలన అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. ఇప్పుడు సీఎంగా ఉన్న ఉన్న కేసీఆర్ రాజ్యాం ఏలుతున్నాడని, ఎనిమిదేళ్లుగా ఒక్కపథకం కూడా అమలు కాలేదని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలుపర్చలేదని విమర్శించారు. బంగారు పళ్లెంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెట్టాం 16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని 4.80లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారని ఆరోపించారు. ఇంత అప్పులు చేసి ఏపథకానికి డబ్బులేదు అంటున్నాడని, చివరకు ఉద్యోగులకు జీతాలు ఇచ్చే దిక్కులేదని, బంగారు తెలంగాణ అని అంటున్నాడు అయ్యిందా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి అయ్యిందని, ఇది బంగారు తెలంగాణ కాదు బార్ల తెలంగాణ బీర్ల తెలంగాణ అని విమర్శించారు. కేసీఆర్‌కు ప్రజలు ముఖ్య కాదని, ఓట్లు ముఖ్యమని ఎన్నికలు ఉంటేనే బయటకు వస్తాడని, ఈ ఏడాది మళ్లీ ఎన్నికలు ఉన్నాయి మళ్లీ వస్తున్నాడన్నారు. ఈసారి కేసీఆర్‌ను నమ్మితే ఈ సారి మీ బిడ్డలే మిమ్మల్ని క్షమించరని అందుకే కేసీఆర్ పాలన పోవాలని వైఎస్ పాలన రావాలని, వైఎస్ఆర్ పథకాలు మళ్లీ అద్భుతంగా అమలు చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రజలందరు గ్రహించి దీవించాలని కోరారు. ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం తీసుకవచ్చేందుకు వైఎస్ఆర్ బిడ్డపార్టీ పెట్టిందని, మాట ఇస్తున్నానని, ప్రతీ గడపకు వైఎస్ఆర్ పథకాలను తీసువస్తానని, అధికారంలోకి రాగానే కొనసాగిస్తామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల మధ్య వైఎస్.షర్మిల పాదయాత్ర కొనసాగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో వైద్యశాఖ సూపరింటెండెంట్‌కు వినతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని విద్యావ్యవస్థకి సంబంధించిన పలు హాస్టల్ సముదాయాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కస్తూర్బా, గురుకుల పాఠశాల హాస్టల్లో విద్యానభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు ఈ మధ్యకాలంలో విషపూరితమైన జ్వరాలు, జలుబు, దగ్గు లాంటి వ్యాధుల బారిన పడిన నేపధ్యంతో విద్యార్థుల ఆరోగ్యసంరక్షణా దృష్ట్యా తక్షణమే మండల వైద్యా సంబంధిత అధికారుల సర్వవేక్షణలో హాస్టల్స్, పాఠశాలలో తక్షణమే మెడికల్ క్యాంప్స్ నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులపై నిత్యం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా వైద్యశాఖ సూపరింటెండెంట్‌ని యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించి కోరారు.

అదేవిధంగా హాస్టల్స్, పాఠశాలలో సానిటైజేషన్ తదితర పరిశుభ్రత విషయాలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంరక్షణకై మరింత చొరవతీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ శ్రేణులు, నవీన్, కిట్టు, కళ్యాణ్, సతీష్, సాయిరెడ్డి, పార్టీ సోషల్ మీడిమా సభ్యులు పాల్గొన్నారు.

ఏసీడీ విద్యుత్ చార్జిలను ఉపసంహరించుకోవాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7ః

ఏసీడీ విద్యుత్ చార్జిలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మణుగూరులో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రభుత్వం త్రీఫేజ్‌తో కూడిన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చూడాలని, ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని అన్నారు.

ధరఖాస్తుదారులందరికి విద్యుత్ మీటర్లు ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీ నారాయణ, జంగం మోహన్‌రావు, సర్వర్, అక్కినర్సింహారావు, సోందే కుటుంబారావు, బాడిష సతీష్, పాయం లక్ష్మయ్య, వీరయ్య, రమేష్, ఎస్వీ నాయుడు, వెంకటేశ్వర్లు, సీతయ్య, రాములు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంను ఢీకొన్న కారు..

ముగ్గురు మృతి

జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఘటన

దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈఘటనలో డీసీఎం టైర్ పంక్చర్ ఎక్కిస్తున్న డ్రైవర్, క్లీనర్‌లపై కారు అదుపుతప్పి పల్టికొట్టి వీరిపై పడడంతో వారు అక్కడి కక్కడే మృతిచెందగా, కారు వెనుకసీట్లో కూర్చున్న చిన్నారి శ్రీహిత(8) వాహనం నుంచి ఎగిడిరిపడి తీవ్రగాయాలు కాగా, జనగామ జిల్లాఆస్పత్రికి తరలి స్తుండగా మార్గ మధ్యం లోనే మృతిచెందింది. కాగా, సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన డీసీఎం వాహన డ్రైవర్ వాటర్ రాజశేఖర్, క్లీనర్ రహీంఖాన్ సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతిచెందారు. కారులో దేవేందర్‌రెడ్డి, శ్రావణి సీట్ బెల్ట్ ధరించి ఉండడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారని తెలిసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐఎల్‌పీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన న్యాయమూర్తి నీలిమ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని జ్యుడిషియనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళవారం ఐఏఎల్ క్యాలెండర్‌ను న్యాయమూర్తి నీలిమ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, భద్రాచలం న్యాయవాదులు పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పడిసిరి శ్రీనివాసరావు, కొత్తపల్లి రాంబాబు, వరంగల్ సీనియర్ న్యాయవాదులు, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు 60 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

-మండల కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7ః

మణుగూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులుచేస్తున్న నిరసన ఆందోళనకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.

60 జీవో ప్రకారం కార్మికులకు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 నెలల ఏరియర్స్ ఇచ్చే వరకు కార్మికుల ఆందోళనకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, షేక్ లతీఫ్, రాంబాబు, శివ, నాగేశ్వరరావు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన టీవీపీఎస్ నాయకులు

పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

పాల్వంచకు నూతనంగా విచ్చేసిన డీఎస్పీ వెంకటేష్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా టీవీపీఎస్ సభ్యులు కలిసి శాలువతో సన్మానించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వీజేఏసీ చైర్మన్ సతీష్ గుండపనేని మాట్లాడుతూ... దివ్యాంగులు వారికున్న అవకాశాలతో వారి ప్రతిభను అటెండర్ నుంచే ఐఏఎస్ దాకా అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నారని వారు వికలాంగులు కాదని, వారు విభిన్న ప్రతిభావంతులుగా వారి సమస్యలను ఉన్నతాధికారులకు ప్రజా ప్రతినిధులకు వివరించి పరిష్కరించడంతో పాటు సమాజంలో అభ్యున్నతికి భాగస్వాములుగా చేయడమే సంఘ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నయీం, ఆల్తాఫ్, జురుబాబు, శ్రీను, నారాయణ పాల్గొన్నారు.

బావిలో పడి విద్యార్థి మృతి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

వ్యవసాయ బావిలో పడి విద్యార్థి దుర్మరణం చెందిన విషాదకర సంఘటన మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు రామ్‌సింగ్‌తండాలో మంగళవారం సాయంత్రం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన భూక్య పద్మ వీరన్న దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారన్నారు. ఇందులో రెండో కుమార్తె వందన(17) హన్మకొండలోని ఆర్ట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుందన్నారు. కాగా ఆరోగ్యం బాగా

లేకపోవడంతో రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిందన్నారు. తల్లిదండ్రులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కాగా విద్యుత్ మోటర్ ఆఫ్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యార్థిని బావిలో పడిందన్నారు. స్థానికులు చూసి రక్షించేలోపే అప్పటికే మృతి చెందిందన్నారు.

తెల్లవారితే కళాశాలకు వెళ్లేది....

కాగా పొలం పనులు ముమ్మరంగా జరుగుతుండడంతో తల్లిదండ్రులు కూతురిని మంగళవారంకు బదులు తెల్లవారితే బుదవారం కళాశాలకు తీసుకెళ్లాల్సి ఉందన్నారు. ఇంతలోనే బావి రూపంలో మృత్యువు వెంటాడటంతో విద్యార్థిని అకాల మరణం చెందిందన్నారు. ఆరుగాలం కష్టపడి కూతురిని కళాశాలలో చదివిస్తుంటే ఇలా బావిలో పడి మృతి చెందంతో కుటుంబ సభ్యులు, బందువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చూస్తూ ఉండగానే ఇంతలోనే గోరం జరిగిపోయిందంటూ కంటతడి పెట్టారు. దీంతో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి. కూతురి వద్ద తల్లిదండ్రులు విలపిస్తుండటం పలువురిని కంటతడి పెట్టించింది.

చెన్నారావుపేటలో విద్యార్థి ఆత్మహత్య

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం ఉదయం నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎదురబోయిన రేణుక-వీరమల్లు దంపతుల కుమారుడు రవిచరణ్(14) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడన్నారు. రోజు మాదిరిగా పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థి ఇంట్లోనే ఉండి పోయారన్నారు. ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. వెంటనే అతని సోదరి ప్రవళిక చూసి కేకలు వేయగా స్థానికులు బాలున్ని ఆసుపత్రికి తరళిస్తుండగా అప్పటికే మృతిచెందాడన్నారు. కాగా చదువు సరిగ్గా రాక పాఠశాలకు వెళ్లక

విద్యార్థి ఇలా ఆత్మ హత్యకు పాల్పడ్డాడన్నారు. మృతున్ని బందువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

ఘనంగా అమ్మారమాభాయి 125వ జయంతి వేడుకలు

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫజభ్రవరి 07:

హసన్‌పర్తి మండల కేంద్రంలోని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మ అధ్యక్షతన మంగళవారం ప్రగతి శీల తల్లిదండ్రులు సంఘం (పిపిఎల్) ఆధ్వర్యంలో అమ్మారమాభాయి 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ సంధర్భంగా మాత్రుమూర్తి అమ్మా రమాభాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీమతి పద్మ మాట్లాడుతూ బారత

రాజ్యాంగ నిర్మాత డా.భీంరావు అంబేడ్కర్‌కు రమాబాయి ఎంతో సహాయ సహకారాలు అందిండం వలనే భారత రాజానయంగం రాయడం జరిగిందని అన్నారు. నేడు దేశ ప్రజలు సు:ఖసంతోషాలతో జీవిస్తున్నారంటే అందులో రమాభాయి కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, పిపిఎల్ రాష్ట్ర కోకన్వీనర్ చాతల్ల సదానందం, రాష్ట్ర ఉపాధ్యాక్షులు హన్మకోండ జిల్లా ఇంచార్జి మొట్ల మౌనిక, హన్మకోండ జిల్లా ఉపాధ్యాక్షులు సింగాపురం అరవింద్, మహిళావింగ్ ప్రధాన కార్యదర్శి గంజి మానస, జిల్లా ఉపాధ్యక్షురాలు చిత్తారి సునీత పాఠశాల విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన గాయత్రి గ్రామైఖ్య సంఘం అధ్య క్షురాలు భర్త నాగరాజు ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబానికి మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం 5116 రూపాయల నగదుతో పాటు దుస్తూలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ భాదిత కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆ కుటుం బానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి ప్రధాన కార్యదర్శి అనూష, ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి, సహాయ

కార్యదర్శి జి.పద్మ, కోశాధికారి ఎం.రమ, సీసీలు, స్త్రీనిధి మేనేజర్ డీఎంజి వెంకట్ అన్ని గ్రామాల గ్రామైఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల కంటి వెలుగు శిబిరం విజయవంతం

..మండల వైద్యాధికారి

హర్షణి ప్రియ

కమలాపూర్ ప్రభాతవార్త

ఫిభ్రవరి 07:

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం విజయవంతం అయ్యిందని మండల వైద్యాధికారి హర్షణి ప్రియ అన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంకు మండలం లోని జర్నలిస్టులు పాల్గోని వైధ్య పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు, జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి పరీక్షలు చేయించకోవడంతో మండల ప్రజలు కూడా సంసయించ కుండా కంటి వెలుగు కార్యక్రమానికి వస్తారని జర్నలిస్టులు కంటి వెలుగు కార్యక్రమంపై మండల ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చేయాలని అప్పుడే వందకు వంద శాతం మండలంలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ

కార్యక్రమంలో డా.మౌనిక, డాటా కుమార్, తదితర సబ్బంది ఎంట్రీ ఆపరేటర్ శృతి, హెచ్‌ఈవో రమేశ్, సూపర్ వైజర్ విప్లవ్ పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

వ్యాధులపై అవగాహన సదస్సు

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో హెచ్ఐవి, టీబీ వ్యాధులపై చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్స్ స్కీమ్ ద్వారా అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి హాజరై మాట్లాడుతూ ప్రజలు టీబీ, హెచ్ఐవి మరియు వివిధ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్స్ స్కీమ్ ద్వారా ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, ఒక వైరస్ ద్వారా మాత్రమే వ్యాప్తి చెందుతుందన్నారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తితో లైంకిక సంబంధాల ద్వారా మరియు కలుషితమైన సూదులు,సిరంజ్‌ల ద్వారా, పరీక్షలు చేయకుండా రక్త మార్పిడి ద్వారా, హెచ్ఐవి ఉన్న గర్భిణి నుంచి పుట్టబోయే బిడ్డకు ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హెచ్ఐవి ఉన్న వారు ప్రభుత్వ వైద్యశాలలో ఏఆర్‌టి మందులను రెగ్యులర్‌గా వాడటం ద్వారా రోగి యొక్క జీవిత కాలం పొడిగింపడుతుందని అన్నారు. అలాగే క్షయ వ్యాధులపై అవగాహన కల్పించారు. రక్తదకానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ప్రజలలో పలు దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అవగాహన కోసం గ్రామ గ్రామాన క రపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ జ్యోతి, జోనల్ సూపర్ వైజర్ కుమార స్వామి, లింక్ వర్కర్ కిషన్, వాలంటీర్లు, ఉప సర్పంచ్ కర్ల అరుణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, జూనియర్ అసిస్టెంట్ రవీంధర్, బిల్ కలెక్టర్‌లు వెంకయ్య, కుమార్, వార్డు సభ్యులు, యువకులు ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరంలాంటిదని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేసి కళ్ల జోళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం పైడయ్య,డాక్టర్ రామ్మోహన్, డా.వనమాల, సూపర్‌వైజర్ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ రహమాన్, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగంపట్ల జాగ్రత్తగా ఉండాలి

పాలకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

గ్యాస్ వినియోగంపట్ల వినియోగదారులు పలు జాగ్రత్తలు పాటించాలని పాలకుర్తి శ్రీ షణ్ముఖ ఇండెన్‌గ్యాస్ ఎజెన్సీ ప్రొ.బుర్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని హత్యాతండా శివారు ముస్కోళ్ల గూడెంలో గ్యాస్ సెఫ్టీపై అవగాహన సదస్సు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బి.మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ వినియోగదారులు గ్యాస్‌ను వినియోగించేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్యాస్ లీక్ కాకఉండా రెగ్యులేటర్‌ను ఆఫ్ చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంగీత ఇండెన్‌గ్యాస్ బాధ్యులు బుర్ర అనిల్‌కుమార్, హరీష్, వంశీ, సంతోష్, అశోక్, వినియోగదారులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలి

14న హైదరాబాదులో మహధర్నా

పరకాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలతను నిరసిస్తూ ఈ నెల 14న బీఎంఎస్ తలపెట్టిన మహధర్నాను విజయవంతం చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ పరకాల శాఖ పిలుపునిచ్చింది. ఈ మేరకు సోమవారం స్థానిక అమరధామంలో మహాధర్నా పోస్టర్‌ను మజ్దూర్ సంఘ రాష్ట్ర సంఘటన కార్యదర్శి అడగానీ జనార్ధన్ ప్రజల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఐ పిఎఫ్‌తో పాటు కనీస వేతనం రూ.21వేలు చెల్లాంచాలనీ, వారానికి ఒక రోజు సెలవు, ఉండేలా యజమాన్య వేదింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ సంఘ్ పలు డిమాండ్లతో కూడిన వాల్ పోస్టర్లను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మకొంటి కుమారస్వామి, షరీఫ్, మేఘరాజు, సాంబయ్య, తిరుపతి, లక్ష్మణ్, మహేందర్, వేణు, సాంబమూర్తి, రవీందర్, ఓంప్రకాష్, రాజమౌళి, సుధాకర్, మహేందర్, ప్రభాకర్, శ్రీణు, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన మడికొండ

పరకాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బజ్జెట్‌పై బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముమ్మాటికి రైతు ప్రభుత్వామని అన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత అనేక రంగాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసిన ఘనత సీఎం కేసిఆర్‌దేనని అన్నారు. నేడు అసెంబ్లీలో 2023-2024 బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి హరీష్‌రావు రూ.2,90,395 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ఇది పూర్తిగా పేదల సంక్షేమం కోసమే అని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని కులాలకు అవసవరమయ్యే అన్ని నరకాల సహకారం అందించే నాయకుడు మన ముఖ్యమంత్రి కేసిఆర్ అని న్నారు. బడ్జెట్‌లో దళితుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం కల్పించారని, ఎస్సీలకే 15.49 శాతం. నిధులు కేటాయించారన్నారు. దళితబంధుకు రూ.17,700 కోట్లు కేటాయించారని తెలిపారు. గురుకులాలకు అధిక నిధులు కేటాయించడంతో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటకు వేశారనీ, ఇంగ్లీషు మీడియంతో తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయికి ఎదుగుగున్నారు. రాష్ట్ర బడ్జెట్ దేశ చరిత్రలో నూతన ఒరవడిని, సృష్టించిందనీ, ఇది ప్రజారంజక బడ్జెట్, విద్య, వైద్యం వ్యవసాయ రంగాలకు, మహిళా అభివృద్ధికి పెద్దపీట వేసిందనీ పేర్కొన్నారు. అన్నదాతల సంక్షేమానికి ప్రముఖ స్థానం కల్పించారని, బీజేపీ రాష్ట్రాల్లో లేని పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలంలోని బురహాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కన్నల సూరి మరణించగా వారి ప్రార్థీవ దేశానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, స్థానిక సర్పంచ్ సూదుల దేవేందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బిజ్జల సంధ్యసోమన్న, పార్టీ నాయకులు తాళ్లపెల్లి రాజు, కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే బాల్య వివాహాల నిర్మూలన

దళితబందు జిల్లా కన్వీనర్

సోద రామకృష్ణ

పరకాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

బాల్య వివాహాల నిర్మూలన బాలికలకు ఉన్నత విద్యను అందించడం ద్వారా సాధ్యమవుతుందని తెలంగాణ దళిత బంధు పథకం హన్మకొండ జిల్లా కన్వీనర్ సోద రామకృష్ణ అన్నారు. మంగళవారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సమితి బాలిక అడ్వకేసీ యాక్షన్, వరంగల్ ఆధ్వర్యంలో పరకాల ఖాజీ సయ్యద్ అజీజుద్దిన్ అధ్యక్షతన పట్టణంలోని మదర్స పాఠశాల ప్రాంగణంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహన సదస్సును ముస్లిం మత పెద్దలకు బాల బాలికలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర దళిత బందు పథకం హనుమకొండ జిల్లా కన్వీనర్ సోద రామకృష్ణ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకం వలన బాల్యవివాహాలను తగ్గించుకోగలిగామని, పేదరికం ఇతర కారణాలు, బాలికల పట్ల వివక్షత, బాలికలకు ఉన్నతమైన చదువును అందించకపోవడం వలన ఇంకా బాల్యవివాహాలు కొన్ని చోట్ల నమోదు అవుతాయని బాల్యవివాహాల నిర్మూలన కొరకు మత పెద్దలు హిందూ ముస్లిం మత పెద్దలు చేస్తున్న ప్రచారాన్ని బట్టి దీనికి చొరవ చూపినశ్రీఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ చేస్తున్న కృషిని అభినందిస్తున్నట్లుచెప్పారు. బాలికల ఉన్నతమైన చదువులకు అందరు కృషి చేయాలని దీనికి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న కేజీ టూ పీజీ రెసిడెన్షియల్ పాఠశాలలను బాలికల చదువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్యవివాహాల నిర్మూలన కొరకు బాలికలకు ఉన్నతమైన చదువు అవసరం అని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ శేషు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులను అవకాశాలను కల్పించిందని బాల్యవివాహాలను జరిపినట్లయితే బాలలు తమ హక్కులను పూర్తిగా కోల్పోతారని బాల్యవివాహాల నిర్మూలన కొరకు పాఠశాలల్లో కళాశాలల్లో, అన్ని వార్డుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఉమా రఘుపతి, కోఆప్షన్ సభ్యులు ముఫినా ఫాతిమా హమీద్, షబ్బీర్ అలీ, నయాబ్ ఖాజీ సయ్యద్, అజీద్ ఉద్దీన్, భూపాలపల్లి ఖాజీ అజారుద్దీన్ ముస్లిం మత పెద్దలు, హాజీ మసూద్‌సాబ్, నజీమ్ అక్సర్, సత్యసాయి సేవ ట్రస్ట్ కన్వీనర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హరిజన గిరిజన వాడలను పట్టించుకోవాలి

పర్వతగిరి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పర్వతగిరి మండల కేంద్రంలో హరిజన, గిరిజన వాడలు అధ్వాన్నంగా పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజుల సొమ్ము రాళ్లపాలు అన్నట్లు పర్వతగిరి మండల కేంద్రంలో హరిజన, గిరిజన వాడలు అధ్వానంగా ఉన్న పట్టించుకోకుండా ఉన్న రోడ్లపైనే రోడ్లు వేస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు తక్షణ విచారణ జరిపించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సొమ్ముతో చేస్తున్న అభివృద్ధి అధికార పార్టీకి చెందిన నాయకులు తన సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తున్నట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు కంటెం సుధాకర్, రవీందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపిపి

రాయపర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని తిర్మాలాయపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీలక్ష్మినరసింహస్వామి దేవాలయం నిర్మాణ పనులను మంగళవారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన దివ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారయణ జీయర్‌స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో విగ్రహ ప్రతిష్టాపనను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా మార్చి 1న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ తరుపున కోరుతున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, జయేందర్‌రెడ్డి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను ప్రారంభోత్సవాలకు సిద్ధంచెయాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

జిల్లావ్యాప్తంగా మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి అయిన వాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయానలి జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ శిక్షణ కలెక్టర్ పంకెశ్వర్‌తో కలసి అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఊరు మనబడి జిల్లాలో 316పాఠశాలలకు గాను 32మాత్రమే పనులు పూర్తి అయ్యాయని మిగతా పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని అదికారులకు సూచించారు.

-గ్రామస్థాయిలో సంక్షేమ అభివృద్ధిపై పరిశీలన

జిల్లాలోని ఎంఅఆర్‌డి ఆదేశాల మేరకు ఎన్ఎన్ టీం జాతీయస్థాయి మానిటరింగ్ టీం గత నెల 31నుండి మంగళవారం వరకు గార్ల, కురవి, డోర్నకల్ మండలాల పరిధిలో ఎంపికైన 10గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ రూపొందించిన సంక్షేమ పథకాల అమలు తీరు, గ్రామపంచాయతీల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.

మైనార్టీల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

-బిఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ లతీఫ్

మరిపెడ,ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని బిఆర్ఎస్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర అండ్ బి అతిథిగృహ ఆవరణలో పట్టణ మైనార్టీల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రబడ్జెట్‌లో మైనార్టీలకు 2200నిధులు కేటాయించి సముచిత న్యాయం కల్పించినందుకు హర్షిస్తూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సత్తార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ఎస్‌కె కైరున్నీసా భేగం, హుస్సేన్, శ్రీపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,మహబూబ్, జానీమియా, యాకుబ్‌పాషా, ఖాసీం, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రబడ్జెట్‌లో కార్మికులసంక్షేమానికి మొండిచెయి

మహబూబాబాద్,నెహ్రూ సెంటర్,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

ఇటీవల రాష్ట్రప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లక్షలాది కుటుంబాలకు సెవలందిస్తున్న ప్రైవెట్ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ భవన నిర్మాణ రంగాలల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల మొండిచెయి చూపిందని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఖజానాను నింపె కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు ప్రస్తావన లేకపోవడం సిగ్గుచేటన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట నాగన్న, బండ్ల పాపిరెడ పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కంటివెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం లష్కర్ సింగారం పరిధిలోని సెయింట్ ఫీటర్స్ స్కూల్, పోచమ్మకుంట పట్టణ ఆరోగ్యకేంద్రం, దామెర పీహెచ్‌సిలోని కంటివెలుగు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని కంటి సమస్యలతో బాదపడుతున్న

వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగును పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను సూచించారు. సిబ్బంది అందరు సమయానికి హాజరై శిబిరానికి వచ్చే ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావలిసిన కంటి అద్దాలను అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా రికార్డులు, కంటి పరీక్షల నిర్వాహణ, డాటా ఎంట్రీ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్‌బి. సాంబశివరావు, అడీషనల్ డీఎంహెచ్‌వో డా.టి.మదన్మోహన్‌రావు, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ డా.చొక్కయ్య, డా.తేజస్విని, డా.దీప్తి, ఆప్తాల్మిక్ అధికారులు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సీక్తాపట్నాయక్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సిక్తాపట్నాయక్ మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హనుమకొండ ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా సమస్యలు- పరిష్కారాలపై మంత్రి వివరించారు. జేఏహెచ్ఎంసి అదనపు కమీషనర్‌గా పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన అనుభవంతో హనుమకొండ జిల్లా కలెక్టర్ మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని, నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని ప్రభుత్వానికి మంచి పేరు

తీసుకురావాల ఆకాంక్షించారు.

డాక్టర్ కృష్ణ సుమంత్‌కు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

ఐదవ ఆల్ ఇండియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ హైద రాబాద్‌లో జరిగినవి ఇందులో షటిల్ బ్యాట్మెంటన్ 40 సంవత్సరాల విభాగంలో కేయూ పార్ట్‌టైం అధ్యాపకుడు డాక్టర్ కృష్ణ సుమంత్ మూడు జాతీయ పతకాలను సాధించారు. ఈసందర్భంగా ఆయనను కేయూ ఆపకులపతి ఆచార్య టి.రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, చరిత్ర, టూరిజం విభాగాధిపతి ఆచార్య విజయబాబు, సీనియర్ అధ్యాపకులు కేయూ ఈసీ మెంబర్ ఆచార్య టి.మనోహర్, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం బాధ్యులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ విద్యార్థులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

వ్యవసాయ రంగానికి అధిక నిధులు కెటాయింపు

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 07:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేవ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి అదిక నిధులు కెటాయించిందని సొసైటీ బ్యాంక్ చైర్మన్ రవిందర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగినికి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రత్యేక నిధులు కెటాయించిందని ఒక లక్ష రుణమాఫీని ప్రకటించిందని అన్నారు. రైతులకు తాగు నీరు, సాగు నీరు, రైతు బంధు, రైతు భామా ఇప్పుడు ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిరూపించు కుందని అన్నారు, రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని మహాత్మజ్యోతి బాపూలే విద్యార్థులకుల మంగళవారం ట్రాక్‌షూట్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలకు మౌళిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమరాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, కృష్ణమూర్తి, బషీర్, వీరేందర్, సంతోష్, కర్ణాకర్, సునిత, అనిత, ప్రేమలత,పాల్గొన్నారు.

ఇంటికి చేరిన వైద్యం

ఇంట్లోనే బిడ్డకు జన్మనిచ్చిన నిండు చూలాలు

..తల్లి బిడ్డ క్షేమం, అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు

వేలేరు ప్రభాతవార్త ఫిబ్రవరి 07:

మండల కేంద్రంలోని మద్దెల గూడెం గ్రామానకి చెందిన 24సంవత్సరాల ఓ నిండు గర్భిని రెండవ కాన్పుకు పురిటి నోప్పులు రావడంతో సోమవారం రాత్రి వెంటనే అప్రమత్తం అయిన బంధువులు 108కి సమాచారం ఇచ్చారు. సకాలంలో ఘటనా స్థలానిక చేరుకున్న వైద్య సిబ్బంది ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్స్ డా,విద్యాసాగర్, ఫైలట్ రహీమొద్దీన్ ఆశావర్కర్ సహాయంతో సమయం అనుకూలంగా లేక గర్భిని ఇంట్లోనే సధారణ కాన్పు నిర్వహించారు. ఇఆర్‌సిపి వైద్యరాలు నిఖిత సూచనల మేరకు అవసరం అయ్యే చికిత్స చేస్తూ హన్మకొండ మెటర్నటీ హస్పిటల్ నందు చేర్పించారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని సాధారన కాన్పును నిర్వహించిన 108 సిబ్బందికి ఉన్నతాదికారులు అబినందించారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను పరమార్శించిన టిడిపి నాయకులు

వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 07:

తెలంగాణ రాస్ట్ర టిడిపి అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి ఇటీవల కీర్త శేషులు అయ్యారు. వారిని మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గం నుండి టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవిందర్ ఆద్వర్యంలో హైద్రాబాద్ ఆయన స్వగ్రుహంలో పరమార్శించారు. వారి తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ కార్య క్రమంలో గ్రేటర్ వరంగల్ ఉపాద్యాక్షులు రాగూర్ గణేశ్ సింగ్, వరంగల్ తూర్పు టిడిపి నాయకులు కాంద్రాతి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

సిపిఐ ర్రాష కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెలి శ్రీనివాసరావు

సిపిఐలో చేరిన 50మంది యువకులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

కమ్యూనిస్టుల పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యం అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం హను మకొండ బాలస ముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శాయంపేట మండలానికి చెందిన 50మంది యువకులు సీపీఐలో చేరారు ఈ సందర్భంగా వారికి సిపిఐ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి సిపిఐ నాయకులు ఆహ్వానించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యఒతన జరిగిన కార్యక్రమంలో తక్కళపల్లి శ్రీనివసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇతర బూర్జువా పార్టీలకు ఓట్లు, సీట్లు మాత్రమే కావాలని, కానీ కమ్యూనిస్టులు సమసమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తారని అన్నారు. పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ, కార్మిక, కర్షక, మహిళల, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కోరారు. పేదలందరికి ఇండ్లు ఇండ్ల స్థలాలు సాధించే వరకు సిపిఐ భూపోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, నాయకులు నేదునూరి రాజమౌళి, మారుపాక అనిల్‌కుమార్, కొట్టెపాక రవి, కుండె నర్సయ్య, బత్తిని సదానందం, అనుకారి అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ ర్రాష అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

-IIవ డివిజన్ హాత్‌సే హాత్ జోడో యాత్రలో నాయిని

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా హనుమకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 11వ డివిజన్‌లో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంగా మోడి ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామి అమలు కాలేదన్నారు. డిమోనిటైజేషన్ అంటూ పెద్ద నోట్ల రద్దును చేసి నల్ల ధనాన్ని రూపుమాపి ఆ డబ్బు పేద ప్రజల ఖాతాల్లో జమచేస్తామని చెప్పిన నరేంద్రమోడి పేద ప్రజల ఖాతాలో నగదు జమచేస్తానని చెప్పిన మోడీ మాటలు ఏమయ్యాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటేజేషన్ చేస్తూ అదాని అంబానీలకు కట్టబెడుతున్నదన్నారు. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్టులు చారిత్రిక కట్టడాలు, ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమ్మేస్తున్నాయన్నారు. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారన్నారు. రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులను మోసం చేసి, రైతు ఆతహత్యలకు కారణమయిందన్నారు. బిజెపి పార్టీ మోడి పాలనతో దేశంలో రైతులు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు నిర్వీర్యం చేసిందన్నారు. అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్యపెట్టిందన్నారు. తెలంగాణ వస్తే ప్రజల బతుకులు మారుతాయని, బాధలు పోతాయని నమ్మిన ప్రజలకు కేసిఆర్ చేసింది ఏమిలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని రైతుల ఆత్మహత్యలు, సామాన్య ప్రజల నెత్తిపై అప్పులు తప్పా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకేటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్‌కుమార్, కాంటెస్ట్ కాండిడేట్ రాహత్, పర్వీన్, సీనియర్ నాయకుడు వై.భాస్కర్, మహమ్మద్ సమాద్, మొహమ్మద్ అజ్జర్, మాడిశెట్టి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంపుపై హర్షం

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవారతన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మహిళా కార్మికులకు గౌరవ వేతనం వెయ్యి రూపాయల నుండి మూడు వేల రూపాయలకు పెంచడానికి హర్షిస్తూ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (బీఆర్‌టీయు అనుబంధ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కి, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి మాట్లాడుతూ బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26వేల ప్రభుత్వ పాఠశాలలో సుమారు 54 వేల పైచిలుకు కార్మికులు పనిచేస్తున్నారని వీరందరికి వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 8ని విడుదల చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో నడుస్తుందని కార్మికులు ఇచ్చే వేతనాల్లో కేంద్రం వాటా 60 రాష్ట్రం ఇచ్చే వాట 40 శాతం అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వమే మెజార్టీగా భరిస్తుందని కేవలం 3వేల వేతనాల్లో 600 మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని దీన్ని 60 శాతం వాటాగా వేతనం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతన పెంపుకు అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఇబ్బడి పద్మ, నాయకులు రాపాక మాణిక్యం, కొత్త పద్మ, నాగిశెట్టి స్వరూప, తడుగుల ఏలిసా, గాండ్ల పూలమ్మ, ఆకుల సరోజన, భాగ్యలఓఇ్మ, గండు శ్రీదేవి, సామాల స్వర్ణలత, దేవరబోయిన సునీత తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వకుంటే ప్రభుత్వ పతనం తప్పదు

నల్లబెల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

గత నాలుగు దశాబ్దాలుగా పోడు భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వక పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని సిపిఐఎంల్ ప్రజాపంద నర్సంపేట డివిజన్ నాయకులు కందిక రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటి తహసీల్దార్ ఏ.రాజేష్ కన్నాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2006 అటవీ హక్కు చట్టాన్ని తుంగలో తొక్కిన ప్రభుత్వం పోడు భూములనే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులను ఆ భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేయడంలో భాగంగా 2002 చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ సంపదతో పాటు ఖనిజ సంపదను ప్రైవేటు సెక్టార్లు అయినా ఆదాని అంబానిలకు దారాదత్తం చేసి పేద ప్రజలకు అటవీ సంపదను అందకుండా చేస్తున్నారని ఆయన దుయ్య బట్టారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికలకు ముందు అటవీ హక్కు పత్రాలు చట్టాలను అమలు చేసి పత్రాలు అందజేస్తానని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు పట్టాలివ్వక పోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామిని నెరవేర్చకపోతే రాభోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అటు కేంద్ర ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోడెం సారంగం, ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, సహాయ కార్యదర్శి బొట్ల రాకేష్, డివిజన్ నాయకులు, అడ్డూరి రాజు, దార లింగయ్య, మల్లేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా ఆనందంగా జీవించవచ్చని సరస్వతి మహిళా పొదుపు సమితి అధ్యక్షురాలు వేమునూరి యాదమ్మ అన్నారు. మండల కేంద్రం గాయత్రి మహిళా పొదుపు సంఘం 13వ వార్షిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలను భలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లి ఎక్కువ వడ్డీతో అప్పు తీసుకొని మోస పోవద్దన్నారు. ప్రతి మహిళా సంఘంలో సభ్యత్వం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు శెంకేషి రమాదేవి, ఉపాధ్యక్షురాలు గుండెకారి జ్యోతి, ఎర్రల్ల సునిత, బాసాని రాధిక, బట్టు వీరలక్ష్మి, మనుబోతుల సునిత, పోలోజు వీరలక్ష్మి, కోట సుహాసిని, పులి శివాని, ఎర్రల్ల రాధిక, కోట విజయ, పురుషుల పొదుపు సమితి అధ్యక్షురాలు మహ్మద్ ఉస్మాన్, గణకులు కవిత, లావణ్య, కళ్యాణి, మహిళలు పాల్గొన్నారు.

ఫోటో గ్రాఫర్ కుటుంబాలకు ఆర్థిక సహాయం

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఫోటో గ్రాఫర్స్ మిత్రులు శివకోటి, కళ్యాణ్ చికిత్స పొందుతున్న క్రాంతి రణదేవ్‌లకు ఫోటో గ్రాఫర్స్ సేకరించిన రూపాయలు ఒక్కొక్కరికి 1,38,500 రూపాయల చొప్పున ముగ్గురి కుటుంబ సభ్యులకు 4,15,500ల రూపాయలను వారి వారసులకు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డాపిజిట్‌గా నర్సంపేట డివిజన్ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, ఉపాధ్యక్షులు సూరిబాబు, కమిటీ సబ్యులు బిల్ల రమేష్, దయాకర్, సత్యం, శ్యామ్, బాలచందర్, నర్సంపేట డివిజన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మండ కార్తిక్, పడాల మురళీ, సురేషన, శ్రీకాంత్, నరేష్, విష్ణు, శేఖర్, ప్రవీణ్, సంతోష్, సోమేశ్వర్, అమరేష్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు పుట్ట రాజు, ఖానాపూర్ మండల అధ్యక్షులు శ్యామ్, నెక్కొండ మండల అధ్యక్షులు రగువీర్, గూడూరు మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకట్, శ్రీను, ముకురం ప్రభాకర్, రానా, అనిల్, కన్నయ్య, భాస్కర్, అఖిల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్‌షిప్ బాలాజీ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

నేషనల్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2023లో బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన అక్షర ది స్కూల్, బిట్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పద్మశాలి గార్డెన్స్ నేషనల్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2023 షాటోకాన్ జపాన్ కరాటే డూ ఇండియా హూంలు కటా విభాగంలో అండర్ 6 ఇయర్స్‌లో ఐ. చార్వి, అండర్ 10 ఇయర్స్ విభాగంలో జి. పునిత్‌చారి, ఫోషాల జయంత్ ప్రతిభ కనబరిచి బ్రాంజ్, గోల్డ్ మెడల్స్ సాధించారు. అలాగే ఆదివారం తరాలపల్లి వరంగల్‌లో జరిగిన బ్రూన్‌లీ చాలెంజింగ్ కప్ ఆల్ ఇండియా ఓపెన్ కుంగ్‌ఫూ, కరాటే చాంపియన్ షిప్ 2023లో పోషాల జయంత్‌లో ఫస్ట్‌లో ప్రతిభ కనబరిచి గోడ్డ్ మెడల్, సర్టిఫికెట్స్ సాధిం చారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ వనజ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను మెడల్స్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ విద్యార్థులంతావారి వారికి ఇష్టమైన రంగాలలో కృషి చేసి రాణించాలని అన్నారు.

నర్సంపేట వార్త

రాష్ట్ర బడ్జెట్లో రెండు శాతం నిధులు కేటాయించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఆర్టీసి రావలసిన రాష్ట్ర బడ్జెట్లో రెండు శాతం నిధులు కేటాయించాలని ఆర్టీసి కార్మికులకు రెండు పే స్కేల్స్ వెంటనే చేయాలని పెంచిన పని భారతం తగ్గించాలని జెఏసీ రాష్ట్ర పిలుపు మేరకు మంగళవారం నర్సంపేట డిపో కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని విధులు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఎస్‌కు ఇవ్వవలసిన డబ్బులు చెల్లించాలని యూనియన్‌లపై ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసీ కన్వీనర్ కే.యాదగిరి, ఓరుగంటి కొమ్మాలు, ఎండి. పాషా, శ్యామ్, బాలాజీ, సిహెచ్ రాజు, సారంగం, జీకేనారాయణ, మౌనిక, అరుణ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన కస్తూర్భా విద్యార్థులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులం విద్యార్థినీలు కరాటే పోటీల్లో మరోసారి ప్రతిభ చాటుకున్నారు. నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్ నందు షటోఖాన్ జపాన్ కరాటేడు ఇండియా హంబు సంస్థ ఆధ్వర్యంలో చిహాన్ రచ్చ శ్రీనుబాబు జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ముంబాయికి చెందిన ఇండియా కోఆర్డినేటర్ గణేష్ పోటీల్లో జడ్జిగా వ్యవహరించారు. మధ్యప్రదేశ్ తమిళనాడు కర్నాటక, మహారాష్ట్ర తెలంగాణ నుండి మొత్తం 1200ల మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న గురుకులానికి చెందిన నందిని, అంజలి, సిందూజ, ప్రశాంతి స్పందన, ఏ.అంజలి, చైతన్య, రాజేశ్వరి, వర్షిత, ప్రవంతి, పల్లవిలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం విద్యార్థినీలు 16 గోల్డ్ మెడల్స్, నాలుగు సిల్వర్ మెడల్స్ మూడు బ్రాంజి మెడల్స్ సాధించడం జరిగిందని గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలమ్మలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన బాలికలను వారు అభినందించారు.

గ్రామాల అభివృద్ధే కేసిఆర్ లక్ష్యం

దుగ్గొండి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నాడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు మట్టి రోడ్లతో ఇబ్బందులు పడకుండా ఉండాలని సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూస సమత రాజు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, వైస్ ఎంపిపి పల్లాటి జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్‌రావు, ఎన్‌ఆర్ఐ సానబోబయిన రాజ్‌కుమార్, మండలపల్లి సొసైటి వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, ఉపసర్పంచ్ సతీష్, బూసాని రమేష్, బాలకృష్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మిరప తోటలో కూలీగా మారిన రేవంత్ రెడ్డి

రేవంత్‌రెడ్డికి సద్దన్నం ముద్దలు పెట్టిన కూలీలు

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

కేశవాపూర్‌లో మిర్చి తోటలో కూలీలను కలిసిన రేవంత్ రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో మిరప తోటలో పనిచేస్తున్న కూలీలను కలిశారు. రెండో రోజు పాద యాత్రలో భాగంగా ఆయన మంగళవారం రామప్ప నుండి ములుగు వెళ్తున్న క్రమంలో ఆయన ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి సీతక్కతో కలిసి మిరప తోటలో పనిచేస్తున్న కూలీలు, రైతులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు, కూలీలతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంట గిట్టుబాటు ధర గురించి అడిగి తెలుసు కున్నారు. మహిళా కూలీలతో కలిసి మిరప వరుగు ఏరారు. మహిళా కూలీలు రేవంత్ రెడ్డికి, సీతక్కకు, మల్లు రవిలకు సద్దన్నం ముద్దలు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలందరికీ ఇల్లు ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరీ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, కేసీఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన తెలిపారు. ఆయన వెంట కా ంగ్రెస్ నాయకులు మల్లాడి రాంరెడ్డి, బైరెడ్డి భగవాన్ రెడ్డి, చెన్నోజు సూర్యనారాయణ, బండి శ్రీనివాస్ తదితరులు

రేవంత్ రెడ్డిని కలిసిన ముదిరాజులు

ముదిరాజుల సమస్యల పరిష్కారానికి మద్ధతివ్వాలని కోరిన ముదిరాజులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

మండలంలోని రామప్పలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బొల్లు దేవెందర్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడు యాత్రలో భాగంగా వచ్చిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మంగళవారం కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి, చాపల బుట్టి, వలను బహుకరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవెందర్ మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి నుండి ఏ లోకి మార్చాలని, ముదిరాజులు రాష్ట్రంలో 50 లక్షల జానాభా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో 30 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని, ముదిరాజులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ముదిరాజులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు జనాభా ప్రతిపాదికన బీ ఫాం లు అందించాలని కోరారు. అలాగే చేప పిల్లలను జూన్ నెలలో అందించాలని, ఏజెన్సీ మత్స్య సొసైటీలను ముదిరాజులకు కేటాయించాలని, ప్రభుత్వం నుండి అందించే చాప పిల్లల కాంట్రాక్ట్ జిల్లాలోని మత్స్య సొసైటీలకే ఇవ్వాలని ఆయన తెలిపారు. ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా మద్ధతు ఇవ్వాలని దేవెందర్ రేవంత్ రెడ్డిని కోరారు. ఆయన వెంట ముదిరాజు ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య ముదిరాజ్, నియోజకవర్గ ఇంచార్జీ చిటమట రఘు ముదిరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కుమార్ ముదిరాజు, ములుగు మత్స్య సొసైటీ చైర్మన్ సాద రఘు ముదిరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల వెంకటస్వామి, పెద్ది నర్సింహారావు ముదిరాజు, జిలాల మత్స్య సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల రవి, జిల్లా ప్రచార కార్యదర్శి కంచం రఘు, జిల్లా మత్స్య సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదం సాంబయ్య, నాయకులు అంకం సురేష్, గోల్కొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రామప్పను దర్శించుకున్న రేవంత్ రెడ్డి

వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మంగళవారం రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మొదటి రోజు మేడారం నుండి పస్రా వరకు పాదయాత్ర చేసిన ఆయన రామప్పలో బస చేశారు. మంగళవారం ఉదయం 10.30 నిమిషాలకు ఆయన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో రామప్ప దేవాలయానికి చేరుకోగా ఆలయ పూజారులు హరీష్ శర్మ ఆయనకు స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రామప్ప దేవాలయంలోని శిల ్పకళా సంపదను ఆయన చూశారు. ఆయన వెంట మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్ల స్వర్ణ, భూపాలపల్లి నియోజకవర్గ నాయకులు గంద్ర సత్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాం గ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, కాం గ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, సర్పంచులు తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాశ్, నాయకులు మందల ప్రభురెడ్డి, మిల్కూరి ఐలయ్య, కొండ తిరుపతి, కొంపల్లి రాజిరెడ్డి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామప్ప టూ ములుగు రేవంత్ రెడ్డి పాదయాత్ర

●అడుగడున రైతులను, కూలీలను కలసిన వైనం ●ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్న రేవంత్ రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

హాత్ సే హాత్ జోడో పాదయాత్ర సందర్భంగా వెంకటా పూర్ మండలంలో రేవత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర సుమారు 15 మీటర్లు కొనసాగింది. పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఆయన పాలంపేట, నర్సాపూర్, సింగరకుంట పల్లె, పాఅ ్యయ్య పల్లె, బండారుపల్లి తదితర గ్రామాల మీదుగా పాద యాత్ర కొనసాగింది. పాదయాత్రలో రైతులు, కూలీలు, ఆయా గ్రామాల ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో ఆయా గ్రామాల లో ఆయన ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మాట్లాడారు.

ములుగు వార్త

టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేత



ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల జేఏసి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డికి మంగళవారం పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. సిపిఎస్ ను రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని, జీ.వో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మద్ధతు ఇవ్వాలని వారు రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్య క్రమంలో ఎస్టీయు సంఘం జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, తెలంగాణ ఎంపా ్లయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, ఆదివాసీ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, పండిత పరిషత్ జిల్లా ప్రధానకార్యదర్శి జెట్టి సుభాష్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు రాందేవ్, టిపిఎ జిల్లా ఉపాధ్ యక్షులు బోడ కుమార్, సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ ్యక్షులు మహి పవన్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డిని కలిసిన ముంజాల

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డిని ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు కోసం తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలని, కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీని తెరిపించాలని, మల్లంపల్లి, రాజు పేట, లక్ష్మీదేవిపేటలను మండలాలుగా ఏర్పాటు చేయాలని, ఏటూరు నాగారం ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని బిక్షపతి రేవంత్ రెడ్డిని కోరారు.

టీపీసీసీ ప్రసిడెంట్‌కు వినతి పత్రం అందజేసిన టీటీయూ

టీచర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్

వెంకటాపూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్ అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని రామప్పలో ఆయన టిపిసిసి ప్రసిడెంట్ రేవంత్ రెడ్డిని మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, నూతన పీఆర్సీని త్వరలో ప్రకటించాలని, పెండింగ్ డీఏలు ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాలు 1 వ తేదీన ఇవ్వాలని, జీ ఓ 317 ను రద్దు చేయాలి, ములుగు జిల్లాలో ప్రమోషన్స్‌లో అడక్వషి అనే నిబంధనను తొలగించాలని, మెరిట్ కం రోస్టర్ పద్ధతిలో సీనియారిటీ జాబితాను రూపొందించాలని, పారిశుద్ధ

మొదటిసారిగా రాష్ట్రంలో ఎనర్జీ బిల్డింగ్ కోడ్ అమలు

- నగర మేయర్ గుండు సుధారాణి
- కాలుష్య రహిత ఓరుగల్లు నగరంగా తీర్చిదిద్దేందుకు సంఘటితంగా కృషి
- ఇంధన పొదుపుపై అవగాహణ అవసరం - వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో ఎనర్జీ బిల్డింగ్ కోడ్‌ను ప్రవేశపెట్టి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మున్సిపల్ చట్టం 2019లో అమలుచేస్తూ 20% గ్రీన్ బడ్జెట్‌కు నిధులు కేటాయించి పర్యవరణాన్ని పరిరక్షించడం జరుగుతున్నదని నగర మేయర్‌గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటుచేసిన కేంద్ర ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ మినిస్ట్రీ ఆఫ్ పవర్ గోల్ అండ్ తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ స్థానిక సంస్థల్లో విధులునిర్వహిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు ఎం.యు.డి.ఎస్.ఎం పథకం లో భాగంగా ఏర్పాటుచేసిన వర్క్‌షాప్‌లో నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాలుష్య రహిత ఓరుగల్లు నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సంఘటితంగా కృషి చేయాలని కోరారు. ఎనర్జీ కంజమ్షన్ బిల్డింగ్ పర్యావరణ నివాస్ సంహిత, స్మార్ట్ సిటీలు, స్మార్ట్ భవనాలు, వీధి దీపాలతో శక్తి సామర్థ్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ మురుగునీటి శుద్ధి మొదలగు సెక్టార్లలో వీటి వినియోగించడంపై జీడబ్ల్యూఎంసీలో అమలు చేయటకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ చేపట్టిన సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ ఎనర్జీ పరిరక్షణ కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాల

కారణంగా జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల్లో తెలంగాణ రాష్ట్రానికి అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. కమర్షియల్ రెసిడెన్షియల్ భవనాల నిర్మాణాల్లో ఈసీబీసీ నిబంధనలను పాటించేలా ప్రజల్లో అవగాహణ కల్పిస్తూ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముందుగా ప్రభుత్వ భవనాల్లో నిర్మాణ సమయంలో ఈ నిబంధనలను పాటించాలని మేయర్ అధికారులకు సూచించారు. జీడబ్ల్యూఎంసీలోని నీటి సరఫరా,శానిటేషన్ టౌన్ ప్లానింగ్ ఎలక్ట్రిసిటీ విభాగాల్లో లీకేజీలను గుర్తించుటకు ఇంధన పొదుపు, వర్మీకంపోస్ట్ తదితర సెక్టార్లలో ఈ వినూత్న టెక్నాలజీని అమలు చేయాలన్నారు. కొత్తగా నిర్మించనున్న పరిపాలన భవనంలో ఈసీ బీసీ టెక్నాలజీని అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్రం ఇంధన పొదుపులో వివిధ కార్యక్రమాలుచేపట్టి సమర్థవంతంగా అమలు చేయడం వల్లనే జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాల్లో కేంద్ర అవార్డును అందుకున్నామన్నారు. రాష్ట్రపట్టి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సారధ్యంలో ఎన్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను మున్సిపల్ చట్టంలో చేర్చి దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఘనత సాధించిందన్నారు. ఈ సందర్భంగా ఈసీబీసి నిపుణులు సయ్యద్ ముజామిల్ అలీ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరిస్తూ వర్క్‌షాప్‌లో గల అంశాలపై సందేహాలను అధికారులకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ ఈఈ సంజయ్ కుమార్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి బషీర్, శ్రీనివాస్, ట్రెసరర్ సయ్యద్ మోజం అలీ, ఎలగ్రీన్ బిల్డింగ్స్ క న్సల్టెంట్ ఆదిత్య, టీఎస్ రెడ్కో సిబ్బంది శ్రీ వర్ధన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పట్టం కట్టేది కేసీఆర్ పాలనకే

- కాంగ్రెస్‌కు అధికారం అనేది కష్టకాలమే - ప్రజాసంక్షేమం చేపట్టేది బిఆర్ఆర్ ప్రభుత్వమే
- ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- ప్రతి గ్రామంలో ప్రగతిలోకి వస్తుంది అనేది ప్రజల నమ్మకం
- జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, జిల్లా రైతు కమిటీ నేత పల్లా బుచ్చయ్య

తాడ్వాయి, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలు పట్టం కట్టేది కేసిఆర్ పాలనకే అనేది క్షుణ్ణంగా తెలుస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవిందనాయక్, జిల్లా రైతు కమిటీ నేత పల్లా బుచ్చయ్య అన్నారు. తాడ్వాయి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షుడు దండుగల మల్లయ్య అధ్యక్షతన మంగళవారం బిఆర్ఎస్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందనాయక్ మాట్లాడుతూ .. అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి పనులను చేసిందన్నారు. ప్రజలు మరువలేని విదంగా ప్రజలను అభివృద్ధి పథంలోకి తెచ్చిందన్నారు. అంతేకానీ పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి, పాదయాత్ర చేపట్టినంత మాత్రాన ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పరిపాలన చేస్తున్న క్రమంలో ప్రజలకు చేసింది ఏమిటో తెలుస్తుందన్నారు. అదికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పథకాలను మరిచిపోయిన కాంగ్రెస్ ఇప్పుడు అదికారమిస్తే అంతకంటే బాగుగా అభివృద్ధి చేసి చూపిస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాసంక్షేమం చేపట్టేది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఎన్నో యాత్రలు చేసినా ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని నమ్మే విధంగా లేదన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి పనులతో ప్రగతిలోకి వస్తుందని, ఈ విషయం ప్రజలకు తెలుసన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ హాయాంలో

అభివృద్ధి పనులు ఉన్నప్పటికి అన్నివిధాలుగా దోపిడీ చేసినట్లుగా నిధులన్ని పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేసిఆర్ పాలనను ప్రజలు నమ్మి పట్టం కట్టారని, ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గమనించాలన్నారు. ఇదిలా ఉండగా అధికారంలోకి వస్తామని, పగటి కలలు కనడం వాళ్ల భ్రమ తప్ప ఏమిలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు తెరిచి నిజం తెలుసుకోవాలన్నారు. లేకపోతే ప్రజలు నమ్మేవిధంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మండల ఉపాధ్యక్షుడు రజినికర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ బండారు చంద్రయ్య, మహిళా సీనియర్ నేత రామనాగమ్మ, బంధాల సర్పంచ్ ఉయికె మోహన్‌రావు, రైతు నాయకుడు సుతారి అజయ్‌కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి జైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్‌కు మండల కమిటీ నాయకులంతా శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.

వసతిగృహంలో మేమే వంటమనషులం

- అధికారులకు విన్నవించిన ఫలితం లేదు
- కలెక్టర్ మా సమస్య పరిష్కరించాలి - ఆందోళనకు దిగిన విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త: వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలు అనేకం ఉన్నాయి. అనేకసార్లు సంబందిత శాఖ అధికారులకు విన్నవించుకున్నప్పటికి పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వే గెట్ సమీపంలో ఉన్న గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరెట్ కార్యాలయంలో ఎదుట ఆందోళనకు దిగారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ..వసతి గృహాలలో వంటలు చేసే సిబ్బంది రాకపోయినప్పటికీ మేమే వంటలు చేసుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అనేక సార్లు సంబందిత అధికారులకు చెప్పినా పరిష్కారం చేయలేదని పేర్కొన్నారు. దీంతో గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారి ఎర్రయ్య ధర్నా చేస్తున్న విద్యార్థల వద్దకు రావడంతో ఒక్కసారిగా అధికారిని మా సమస్యలు పరిష్కారం ఎందుకు చేయలేదని నిలదీశారు. దీంతో ఈ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడమే

కేసీఆర్ బడ్జెట్ నిదర్శనం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త : ఎన్నో ఆకాంక్షలు ఆశయాలు పెట్టుకుని తెలంగాణ విద్యార్థులు నిరుద్యోగులు 60సంవత్సరాలు పోరాటంచేసి సాధించుకున్న రాష్ట్రంలో పేదలు చదివే విశ్వవిద్యాలయాలు, ఎయిడెడ్ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని కేయూ రిటైర్డ్ ప్రొ.ఆచార్య కూరపాటి వెంకటనారాయణ అన్నారు. ప్రస్తుతం 50సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న కేయూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరాదరణకు గురవుతు పేదవర్గాల విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేస్తున్నారని, అధ్యాపకుల నియామకాలు చేపట్టక 12సంవత్సరాలైందని, కాంట్రాక్టు, పార్ట్‌టైం అధ్యాపకులతో మాత్రమే నడవడం వలన విశ్వవిద్యాలయ అభివృద్ధి ఆగిపోయిందని, అరొకర నిధులతో అనేక ఆర్థిక సంక్షోభంతో మూలుగుతున్నాయి తెలంగాణ విశ్వవిద్యాలయాలు. అధ్యాపకుల ఉద్యోగుల జీతభత్యాలు కాంట్రాక్టు అధ్యాపకుల ఔట్‌సోర్సింగ్ పార్ట్‌టైం సిబ్బంది జీతాలకై కాకతీయ విశ్వవిద్యాలయానికి సంవత్సరానికి కనీసం 170కోట్ల రూపాయలు అవసరం ఉండగా నిన్నటి బడ్జెట్‌లో కేవలం 127కోట్లు మాత్రమే కేటాయించి మిగిలిన లోటు 52కోట్లరూపాయలు పేద విద్యార్థులపై భారం వేయాలని ప్రభుత్వ వర్గాలు సూచించినట్లే. 2016సంవత్సరంలో కాకతీయ విశ్వవిద్యాలయానికి అదనంగా 50కోట్లు రూపాయలు ప్రకటించిన సీఎం కేసీఆర్ ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. అదనపు ఫీజులు విధించి పేద విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేయాలని ప్రభుత్వ అధికారులు విశ్వవిద్యాలయ బాధ్యులను ఆదేశించడం జరుగుతుందని. మన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, సీఎంను ఒప్పించి కాకతీయ యూనివర్శిటినీ బతికించే ప్రయత్నం చేయాలన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ డాక్టర్ మంద వీరస్వామి, తిరుపతి, విజయ్‌కాన్న, బి.నర్సింహారావు, ఎండి.పాషా, మానస, శశికళ, ప్రమీల, శ్రీవల్లి, రమాదేవి పాల్గొన్నారు.

కంటి వెలుగు శిభిరంను సందర్శించిన చైర్‌పర్సన్

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త: భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని పలు కంటి వెలుగు శిభిరాలను మంగళవారం చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ సందర్శించారు. మున్సిపాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి, సెగ్గెంపల్లి సబ్ సెంటర్ పరిధిలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా చైర్‌పర్సన్ హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్ల దాటిన వారందరూ శిభిరంకు హాజరై కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా అద్దాలను తీసుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో 1 వార్డు అధ్యక్షుడు గోనే రవీందర్, ప్రధాన కార్యదర్శి సెగ్గెం రామయ్య, బెంబడి కోటేశ్వర్, జాడి కుమార్, దుర్గం రాజేష్, జాడీ అశోక్, జిముడు కత్తెరశాల, బాలాజీ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త: జాతీయ స్థాయి అథ్లేటిక్స్ పోటీలకు భూపాలపల్లి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 10, 11, 12 తేదీలలో బీహార్ రాష్ట్రంలో పాట్నాలో జరిగే అంతర్ జిల్లాల జాతీయ స్థాయి అథ్లేటిక్స్ పోటీలకు భూపాలపల్లి కోచింగ్ సెంటర్ విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో హర్షిత్, అండర్ 16 విభాగంలో లక్ష్మయ్య, స్టాలిన్, సోమశేఖర్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను అథ్లేటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి పూతల సమ్మయ్య, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నవ్య, చంద్రశేఖర్, విజయ్ పాల్గొన్నారు.

రుణమాఫీకి బడ్జెట్‌లో 20వేల కోట్లు కెటాయించాలి

..కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు మారపెల్లి రాంచద్రారెడ్డి

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫజఙభవరి 07:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రుణమాఫీకి ఇరవై కోట్లు కెటాయించాలని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు మారపెల్లి రాంచద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలంటే ఇరవైవేల కోట్లను కెటాయించి చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. 2018లో కెసిఆర్ ఎన్నికలోపు రుణమాఫీని చేస్తామని మాట ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా బడ్జెట్‌లో 6385 కోట్లను కెటాయించడం మాత్రమే సిగ్గు చేటన్నారు. రైతుప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కెసిఆర్ చాలి చాలని బడ్జెట్‌తో ఎలా రైతుల రుణాలు మాఫీ చేస్తాడో తెలంగాణ రైతాంగానికి వివరించాలన్నారు. రుణ మాఫీ అవుతుందని రైతులు నాలుగేల్లుగా ఎదురు చూస్తున్నారని రుణ మాఫీ కాలేదు కానీ బ్యాంకు అధికారులతో దాడులు మాత్రం జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్‌భీమా యోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైతుల తరుపున చెల్లించాల్సిన ప్రమీయం చెల్లించక పోవడంతో తెలంగాణలో ఈ పథకం నిర్వీర్యం అయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరాక పదివేల రూపాయలు ఇస్తున్నామని చెబుతూ రైతులకు రావల్సిన డ్రిఫ్ ఇరిగేషన్, అతివృష్టి, అనావృష్టి, యంత్ర లక్ష్మి, క్రిమి సంహారక మందులు, రసాయన ఎరువులు, కరెంటు మోటార్లు, ప్లాస్టిక్ పైపులు, వ్యవసాయ పనిముట్లు, తెలంగాణ సీడ్స్ కార్పోరేషన్ ద్వారా లభించే 14రకాల సబ్సిడీ స్కీంలను నిలిపివేసిందని ఇది తెలంగాణ రైతాంగం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ జిల్లా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అద్యక్షులు మేకల హరిశంకర్, సినియర్ నాయకులు గంట సత్యం, తోట మధుసూదన్, మహిళామోర్చా జిల్లా కార్యదర్శి గరిగె మాధవి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాజేశ్వరి, బండారి శేఖర్, దాసరి రాజు, బిజవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి వెలగట్టి తిరుపతి రెడ్డి, మారం తిరుపతి, మట్టల సమన్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రథసారథి కనకం రాజేందర్‌కు ఉత్తమ నంది అవార్డు

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫజఙభవరి 07:

హసన్‌పర్తి మండలంకు చెందిన తెలంగాణ సాంస్కృతిక రథసారథి ఆర్టిస్టే సింగర్ కళాకారుడు కనకం రాజేందర్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ నంది ఆవార్డ్ తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడి టోరియంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానకి తెలంగాణ మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, అరుణోదయ ఉద్యమ కళాకారిని విమలక్క, బుల్లెట్ వెంకన్నలు పాల్గొని ఆవార్డ్‌ను అందజేశారు. ఈ సంధర్భంగా కనకం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కెసిఆర్ పిలుపు మేరకు తనవంతు భాధ్యతగా మహాధర్నాల్లో, రాస్తారోకోల్లో, నిరాహార ధీక్షల్లో రైలురోకోల్లో ధూంధాం కార్యక్రమాల్లో తనదైన భానలిలో పాటలు పాడి ఉత్తేజ పరిచానని అన్నారు. రైలురోకో కార్యక్రమంలో భాగంగా జైలుకు వెళ్లానని, ఉధ్యమంలో నాపై 32కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేశారు. తెలంగాణలో నాలాంటి కవులు కళాకారులు ఎందరో ఉన్నారని అలాంటి వారిని గుర్తించి గౌరవ మర్యాదలతో పాటు జీవనోపాది కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న పాలాటి రాజు, ఉపాధ్యాక్షులు బిర్రు సరేందర్, ప్రదాన కార్యదర్శి తోటి కళాకారులు మిత్రులకు అబిమానులకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

క్రికెట్ టోర్నమెంట్స్‌తో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

..అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సేవలు అభినంద నీయం

..రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫజఙభవరి 07:

క్రికెట్ టోర్నమెంట్స్‌తో విధ్యార్థులకు పోటీ తత్వంతో పాటు ఆత్మస్థైర్యం మానసిక ఉల్లాసర పెరుగుతుందని రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు అన్నారు. మంగళ వారం మండలంలోని అనంతసాగర్ గ్రామంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెంబర్తి వర్సెస్ బైరాన్‌పల్లి తది జట్టులకు పోటీ ఉండగా ముఖ్య అతిదిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి ప్రారం భించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ (ఎ.జి.ఎఫ్) ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ అరూరి విశాల్ వర్దన్నపేట శాషన సభ్యులు అరూరి రమేశ్ తనయుడు అరూరి విశాల్ అయన తాతాగారి పేరుతో చేస్తున్న సేవలు అమోహం అభ్బుతం అని అన్నారు. విధ్య వైధ్యం ఆటలు ఇలా ఎన్నోకాల సామాజిక కార్యక్రమాలు పేదలకోసం చేయడం తండ్రికి తగ్గ తనయుడుగా పేరు సంపాదించు కోవడం గర్వకారణం అన్నారు. ఎమ్మెల్యే తనయుడు అంటే విలాసంవంతంగా జీవితాన్ని గడపకుండా ఇలా తనదైన శైలీలో ముండుకు వెల్లడం సామాన్య విషయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎఫ్ సభ్యులు కోయల రాజు గౌడ్, కాట్రోజు రాజు యాదవ్, వినయ్ కుమార్, మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్, 2వ డివిజన్ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, స్థానిక గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న టిపిసిసి వైస్ చైర్మన్

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 07:

తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భాగంగా మంగళవారం రెండో రోజున టిపిసిసి వైస్ చైర్మన్ వర్ధన్నపేట ఎస్సీ డిపార్ట్‌మెంట్ బందెల రాజభద్రయ్య పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపూర్ మండలం రామప్ప నుండి నర్సాపూర్ వరకు కొన సాగిందని తెలిపారు. పాద యాత్రలో భాగంగా మిర్చి రైతులతో ముచ్చటిస్తూ రైతుల కష్ట సఖాలు అడిగి తెలుసుకున్నారని అన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు కార్మికులు కర్షకులు రైతులు వాణిజ్య వ్యాపార అన్ని వర్గాల నుండి బ్రహ్మరథం పడుతున్నారని స్థానిక సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెల్లానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ, గ్రేటర్ వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ అట్రాసిటి చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు దాండ్రి రమేశ్, రాజా, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

కేసీఆర్‌ను మళ్లీ నమ్మితే ఆగమే

-ర్ష్టాషంను అప్పుల పాలు చేసిండు

-ఇచ్చిన ప్రతి హామీ మోసమే

-కేసీఆర్‌కు ప్రజల కంటే ఓట్లు ముఖ్యం

-బంగారు తెలంగాణ కాదు..బార్ల బీర్ల తెలంగాణగా చేశారు

-దొరల పాలనకు స్వస్తి పలికి వైఎస్ఆర్ పాలన రావాలి

-వైఎస్ఆర్ పథకాలు ఇంకా ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాయి

వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు మళ్లీ అద్భుతంగా అమలు చేస్తాం

-వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైస్ షర్మిలరెడ్డి

ఐనవోలు,ఫిబ్రవరి07,ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్‌ను నమ్మితే రాష్ట్రాన్ని అప్పుల పాలుతో ఆగం చేస్తాడని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైస్ షర్మిలరెడ్డి ఘాటుగా విమర్శించారు.మంగళవారం మండలంలోని వనమాలకనపర్తి,వెంకటాపురం,గుంటురుపల్లె గ్రామాల్లో ప్రజా ప్రస్థానం పాదయాత్ర నిర్వహి ంచారు.అనంతరం గర్మిళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారం దక్కించుకొని తర్వాత కాలయాపనతో మోసం చేస్తున్నాడన్నారు.ఏనిమిది యెండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాజ్యం ఏలుతున్నాడని ఎద్దేవా చేశారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో బంగారు పళ్లెంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే 4.80లక్షల కోట్ల అప్పుల కుప్ప చేసి పథకాల అమలుకు డబ్బులు లేవని అంటున్నారని విమర్శించారు.ఉద్యోగులకు జీతాలు సైతం ఇచ్చే దిక్కులేదన్నారు.బంగారు తెలంగాణకు బదులు బార్లు,బీర్ల తెలంగాణగా కేసీఆర్ మార్చారన్నారు.ఎస్టీ,బిసి,బందు పథకాలతో కేసీఆర్ వేసిన గాలంకు చిక్కి మళ్లీ నమ్మితే ఈ సారి మీ బిడ్డలే మిమ్ములీన్ని క్షేమించారన్నారు.అందుకే దొరల పాలనకు స్వస్తి పలికి వైస్ఎస్ఆర్ పాలన రావాలని కోరారు.వైఎస్ఆర్ పథకాలు ఇంకా ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాయని మళ్లీ అద్భుతంగా అమలు చేస్తామన్నారు.తొలి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే పెడతానన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయాన్ని పండుగ చేస్తానన్నారు.30వేల సబ్సిడీ పథకాలను నిలిపివేశారని మండిపడ్డారు.ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం తీసుకు వచ్చేందుకు వైఎస్ఆర్ బిడ్డగా పార్టీ పెట్టానని మీ ఆదరణతో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానన్నారు.నమావేశంలో నాయకులు శాంతికుమార్,చల్లా అమరేందర్‌రెడ్డి,పిట్ట రాంరెడ్డి,వెంకట్‌రెడ్డి,చింతకింది శ్రీహరి,పృద్వి తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్‌లోని వందేమాతరం ఫౌండేషన్ వరంగల్ జిల్లా స్థాయిలో పదవతరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి ప్రథమంగా నిలిచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల కిన్నెర రితిక విద్యార్థికి రూ. 7వేల విలువగల సైకిల్‌ను వందేమాతరం జిల్లా కో ఆర్డినేటర్స్ ఎం. విష్ణు, ఎన్.శ్రీనాథ్‌లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్మన్ బండ్ల సురేందర్, ప్రధానోపాధ్యాయులు గంప అశోక్ కుమార్, ఉపాధ్యాయులకు రితిక, వారి తల్లి అన్నపూర్ణ మేనమామ చింతల కుమార్ వందేమాతరం వ్యవస్థాపకులు రవీందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకుశంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

లింగాలఘణపురం, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీలో రూ.30లక్షల ఎంజీఎన్ఆం ఈజీఎస్ నిధులతో చేపట్టిన నూతన అంతర్గత సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ

చిట్ల జయశ్రీ ఉపేందర్రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో వేయిమందికి లేబర్ కార్డ్స్ను ఎమ్మెల్యే రాజయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్రెడ్డి, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

జనగామ రూరల్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

మండలంలోని శామీర్పేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోగా తాండ్ర ఉత్తేజ్, హెచ్ఎంగా పత్తిసహస్ర, ఉపాధ్యాయులుగా అక్షయ, గిరిజ, పావని, సింధు, రిషిక, స్వర్ణిక, సారిక, సాయివర్షిత, సంజన, గౌతంకృష్ణ, నందకిషోర్, సృజన్సాయి, రామచరణ్, కౌశిక వివిధ తరగతుల విద్యార్థులకు బోధన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజుహాజరై మాట్లాడుతూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ద్వారా వారి సృజనాత్మకత వెలువడుతుందని, ఉపాధ్యాయులపట్ల గౌరవం పెరుగుతుందన్నారు. విద్యార్థులు అన్నిరంగాలలో రాణించాలని, ఉన్నతస్థాయిలో స్థిరపడాలని అన్నారు. విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా నిర్వహించారని కొనియాడారు.

అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాండ్ర స్వరూప, ఎస్ఎంసీ చైర్పర్సన్ సోమన బోయిన అశ్విని, చాట్ల డానియల్, ప్రధానోపాధ్యాయులు సుధీర్రెడ్డి, ఉపాధ్యాయులు ఫాతిమామేరి, ఉమాదేవి, జడ్జిగా కె.వద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామసభలో పలు అభివృద్ధి పనులపై తీర్మాణాలు

స్టేషన్ఘన్పూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

స్టేషన్ఘన్పూర్ మండలం శివునిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి ఎన్.సుధీర్కుమార్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. మంగళవారం జరిగిన సభలో ఏకైక వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, ఈవో చిరంజీవి, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు హాజరై గ్రామాభివృద్ధి పనులపై తీర్మాణం చేశారు. అందులో జీపీ డీపీ 2023-24 సంవత్సరానికి గాను యాక్షన్ప్లాన్ తయారు చేయడం, గ్రామంలో అంతర్గత సీసీరోడ్లు, సైడ్కాలువల నిర్మాణం, పారిశుధ్యం కార్యక్రమంలో భాగంగా దోమల నివారణకు ఫాగింగ్, బయోటిక్ స్ప్రే చేయడం అదేవిధంగా నర్సరీలో మొక్కలు పెంచుట, కుక్కల బెడద నివారణకు చర్యలు, గ్రామంలో తాగునీటి సౌకర్యం, పందశాతం ఇంటిపన్ను, నల్లాపన్నుల వసూలు చేయుట, ఎస్సీ,బీసీ శ్మశాన వాటికలో పిచ్చిమొక్కలు తీసివేసి చదునుచేయుట, శ్మశాన వాటికలో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టుట మొదలగు అంశాలపై తీర్మాణాలు చేయడం జరిగిందని సుధీర్కుమార్ తెలిపారు.

సుకన్య సమృద్ధి ఖాతాలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్ఘన్పూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

పదిసంవత్సరాల లోపుగల బాలికల భవిష్యత్కొరకు భారత ప్రభుత్వం తపాలాశాఖ ఆధ్వర్యంలో విస్తృతస్థాయిలో సుకన్య సమృద్ధి ఖాతాను ప్రారంభిస్తుందని దీనిని

సద్వినియోగం చేసుకోవాలని జనగామ పోస్టల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అమృత్ పెక్స్ 2023 సందర్భంగా ఈనెల 9,10తేదీలలో జిల్లాలోని అన్ని పోస్టాఫీసులయందు ప్రత్యేక మేళాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కేవలం 250రూపాయలతో ఈ ఖాతాను తెరువవచ్చని, 10సంవత్సరాల లోపు బాలికలకు మాత్రమేఈ సదుపాయం కలదని వారు వివరించారు. జిల్లాలోని అన్ని సబ్పోస్టాఫీసులు, బ్రాంచ్ పోస్టాఫీసులలో ఈ ఖాతాను తెరవడంతో పదిసంవత్సరాల లోపు బాలికల భవిష్యత్కు బంగారు పునాదులు వేసుకోవాలని అశోక్కుమార్ తెలిపారు.

పెద్దపహాడ్లో బీజేపీ కార్యవర్గ సమావేశం

జనగామ రూరల్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు బండారి తిరుపతియాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొదరమేష్, జిల్లా కిసాన్మోర్చ ప్రధాన కార్యదర్శి సరికొండ విజయ్భాస్కర్రెడ్డి, నియోజకవర్గ లీగల్సెల్ కన్వీనర్ గుండెల్లి రాజశేఖర్యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప హాజరయ్యారు. ఈసందర్భంగా సమావేశంలో పార్టీపటిష్టతకోసం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తిరిగి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో యువమోర్చ జిల్లా అధ్యక్షులు సానబోయిన మహిపాల్, నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ ఈర్ల నవీన్, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు రామ్కోటి, మండల ప్రధాన కార్యదర్శి లద్దునూరి మహేష్యాదవ్, వజ్జరవియాదవ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మేకల నటరాజ్యాదవ్, గాడి వెంకటేశ్వర్లు, గుల్లకనకయ్య, పరమేష్, తిరుపతి, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

ఐకేపీ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

జఫర్గడ్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

మండలంలోని తీగారం రగామంలో మహిళా సంఘాల కోసం ఐకేపీ భవనానికి ఎమ్మెల్యే నిధుల నుంచి 5లక్షల ప్రొసిడింగ్ కాపీలను ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకేపీ భవనాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో రైతు కోఆర్డినేటర్ గడ్డం రవి, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షపతి, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కుమార్, వీవో ఎ.గోనేస్వరూప, రజిత, మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పీచైర్మన్

చిల్పూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

చిన్నపెండ్యాల గ్రామ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి అన్నారు. చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల నరగామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ ఉత్సవాలు, బోనాల కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, ఎంపీటీసీ ఉమా సమ్మయ్య, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, నాయకులు సంపత్, జగన్నాథం, దామోదర్, క్రాంతి, విజయ్, ప్రవీణ్, వెంకటేశ్, కనకయ్య, ఇతర నాయకులు గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

పాలకుర్తి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

కష్టం వచ్చిన ప్రతీ కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు అన్నారు. మంగళవారం మండలంలోని బమ్మెర గ్రామంలో బీఆర్ఎస్పార్టీ సీనియర్ నాయకులు రాపోలు సత్తయ్య గుండెపోటుతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలియచేసి ఆర్థికసాయం అందచేశారు. ఆయన వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్కుమార్, కార్యదర్శి ఎల్లయ్య, ఉపసర్పంచ్ సుధాకర్, బత్తిని గోపాల్, జోగు గోపి, వెన్నకూస యాకయ్య, దేవసాని కృపాకర్, రాపోలు గట్టయ్య, నరేష్,నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మల్లర్‌రావు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కోట మణిచరణ్ ఇటీవల మృతి చెందగా మల్లారం గ్రామ యూత్ ఆధ్వర్యంలో స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం కోట మణి చరణ్ తండ్రి కోట సమ్మయ్యతో కలిసి మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మల్లారం ఎంపిటీసీ సభ్యులు ప్రకాష్ రావు, సుంకు రాము, వార్డు సభ్యులు శివయ్య, రవి, మధూకర్, లింగన్నపేట రమేష్, రేవెల్లి లింగయ్య, పురుషోత్తం రావు, క్రీడాకారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలి

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఏర్పాటు కోసం స్థలాన్ని ఇప్పించాలని మంగళవారం కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో శేఖర్ నాని, శ్రీశైలం తదితరులు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఐకేపి ఉద్యోగుల్లాగా ఉపాధి ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలి

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఉపాధి ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ తరపున పంచాయతీ రాజ్ శాఖలో పని చేస్తున్న ఐకేపి ఉద్యోగులకు సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన విధంగా అదే శాఖలో పని చేస్తున్న ఉపాధి హమీ ఉద్యోగులకు కూడా పేస్కేల్ వర్తింపజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్, డిఆర్‌డిఓ పురుషోత్తంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన చేయాలని వినతిలో కోరారు. ఈకార్యక్రమంలో జేఏపీ ఛైర్మన్ యస్.కె జమీర్ పాషా, వైస్ ఛైర్మన్ మధూకర్, శ్రావణ్, కోశాధికారి రేణుక, అధికారుల సంఘం అధ్యఓఉడు కుమార్ స్వామి, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రగతికి సోపానం

రజిత-శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి, పుట్టపాక మహేందర్, పూర్ణచందర్ రావు, నారాయణ రావు, ఎంపడిఓ రామయ్య, ఎంపిఓ

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

-నవాబుపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు

-గోపాలపురంలో కంటివెలుగు శిభిరం ప్రారంభం

చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పల్లెల అభివృద్ధే ప్రగతికి సోపానమని గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం నవాబుపేట గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హరిజనవాడ పాఠశాలలో రూ.1.80లక్షలతో చేపట్టనున్న మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ హల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, పలి తిరుపతి రెడ్డి, సర్పంచ్‌లు దుప్పటి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సుచరిత రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరేపల్లి మల్లయ్య, మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, కటుకూరి నరేందర్, సాదా రాజు, శంషోద్దిన్, మత్స్యశాఖ గ్రామ అధ్యక్షుడు రాజేష్, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యులకు త్వరలో హెల్త్ కార్డులు

-ఆలయ ప్రాంగణంలో గోశాల నిర్మించడం ఆనందంగా ఉంది

-గోసంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

-ఎంజిఎం అసిస్టెంట్ ప్రోఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, డాక్టర్ రాజేశ్వర ప్రసాద్

గణపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులకు హెల్త్‌కార్డులు అందజేస్తామని ఎంజిఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి, లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితాదేవి దంపతులు అన్నారు. ఆలయ ప్రాంగణంలో రూ.3లోలతో డాక్టర్ నవీన్ కుమార్ సుమతి, డాక్టర్ ప్రవీణ్ కుమారన దీపా రేఖ, డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితాదేవి దంపతులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోశాలను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోమాతలను ఊరేగింపుగా గోశాలకు తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు మాట్లాడుతూ..గోసంరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆలయ ప్రాంగణంలో గోశాల నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధిలో తమవంతు సహాయ సాకారాలు అందజేస్తామన్నారు. పరిరక్షణ కమిటీ సభ్యులకు ఈసందర్భంగా బహుమతులను కూడా అందజేశారు. ఈకార్యక్రమంలో మ్యాక రవళిక-అభినవ్, పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయికి ఎంపిక

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని వేములపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పాండవుల నాగరాజు బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు సారంగపాణి మంగళవారం ప్రటనలో పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో అండర్614 బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంభయ్య, విద్యార్థులు తదితరులు అభినందించారు.

జాతరను విజయవంతం చేయాలి

మహముత్తారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత వైభవంగా ఈనెల 11వరకు నిర్వహించనున్నట్లు జాతర కమిటీ నిర్వాహకులు, సర్పంచ్ గంట వనజ-కొండాల్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. నేడు సాయంత్రం 4గంటలకు సమ్మక్క గద్దెకు వచ్చుట, రేపు మొక్కులు, పుట్టు వెంట్రుకలు, ముడుపులు చెల్లించుట, 11శనివారంన దేవతలు తిరిగి వనప్రవేశం చేయుట కార్యక్రమాలు ఉండున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించడం సరికాదు

కాటారం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు అంగోతు సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ అన్నారు. ఈసందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా జెడ్పీ ఛైర్‌ఫర్సన్‌గా శ్రీహర్షిణీ జిల్లా ప్రజలకు ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. ఎన్నో విద్యాలయాల రాకకు కారణమై, ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేసినా ఎమ్మెల్యేను విమర్శించడం జెడ్పీ ఛైర్‌ఫర్సన్‌కు తగదని సరికాదన్నారు. ఈసమావేశంలో వారితో పాటు డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి వంతకాని సమ్మయ్య, బొడ్డు మల్లయ్య, మధు, సుగుణ, దండు రమేష్, సమ్మయ్య, స్వప్న, భాస్కర్, కొట్టె శ్రీహరి, తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, కోడి రవి కుమార్, పోత శ్రీధర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

-కోటీ 55 లక్షలతొ పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వా వ్యప్తంగా ఉన్న మారుమూల పల్లెలు, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కృషి చేస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి, రాఘవరెడ్డిపేట. ఆరేపల్లి, గుమ్మడవెల్లి, బండపల్లి , కుందనపల్లి దుబ్యాల, మందలూరిపల్లి రోడ్డు, కుందనపల్లి గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి 25 లక్షల రూపాయలతో నిర్మాణం చేవట్టేందుకు సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటే చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేద పండితుల మంత్రోచ్చరణతో సుమారు కోటి 55 లక్షల రూపాయలతో సిసి రోడ్లు భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో మారుమూల పల్లెలో మౌలిక వసతులు కల్పన కురూప కల్పన చేశారని, తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉన్నాయని, దేశంలోని ఇతర రాష్ట్రాలన్ని తెలంగాణ అభివృద్ధి వైపే చూస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత సిసి రోడ్లు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామీణ యువతను ప్రోత్సహించే కోసం క్రీడా మైదానాలు ఎస్సీ, ఎస్టీ బీసి మైనార్టీ వర్గాల పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అర్హులైన దళితులకు మూడెకరాల వ్యవసాయ భూమి, దళిత బంధు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా రైతులు పండించిన పంటలు గిట్టుబాటు మద్దతు ధర కల్పించడం కోసం ఐకెపి కోనుగోలు కేంద్రాలు, ఏర్పాటు రైతు రుణమాఫీ రైతు భీమా పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ గర్భిణీ స్త్రీల పౌషికాహారము. ప్రసవ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకు ప్రభుత్వ వాహనం ఉపయోగిస్తూ. తర్వాత కెసిఆర్ కిట్టు 13 వేల రూపాయల ఆర్థికంగా చదువుకోవడం కోసం అందిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల పోరం మండల ప్రధాన కార్యదర్శి బిల్లాకంటి ఉమేందర్రావు, ఎంపిడివో పనస అనిత, పంచాయితీరాజ్ ఏఈ రాజయ్య, ఎంపిఓ సురేష్, సుబ్బక్కపల్లి, సర్పంచ్ కందుల విజయ దేవేందర్, రాఘవరెడ్డిపేట సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి ఆరెపల్లి సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, గుమ్మడపల్లి సర ంచ్ గజ్జి సుజాత రమేష్, గుమ్మడవల్లి సర్పంచ్ ఆకినపల్లి సంధ్య బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ సంధ్య బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ కుందనపల్లి సర్పంచ్ పొన్నం కోమల చంద్రయ్య. దుబ్యాల సర్పంచ్ ఉమేందర్రావు మందలూరిపల్లి సర్పంచ్ కట్కూరి నరసింహారెడ్డి, రాఘవపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్రెడ్డి, గర్మిళ్ళపల్లి సర్పంచ్ నల్లబెల్లి రామ రవీందర్, రామకృష్ణాపూర్ (వి) సర్పంచ్ అడగాని లతా రామారావు, వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయస్వామి రావు, ఆశిరెడ్డిపల్లి సర్పంచ్ వెలిశెట్టి స్వర్ణలత సురేష్, అంకుషాపూర్ సర్పంచ్ పండుగ శ్రీనివాస్ యాదవ్, సోమనపల్లి సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్ టేకుమట్ల ఎంపిటిసి ఆది సునిత రఘు, వెంకట్రావుపల్లి బి ఎంపిటిసి పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి గర్మిళ్ళపల్లి ఎంపిటిసి గంధం వజ్రా సారయ్య, కుందనపల్లి ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్రెడ్డి, రాఘవరెడ్డిపేట ఎంపిటిసి బిక్కినేని అనిత సంపత్రావు, భారత రాష్ట్ర సమితి మండల నాయకులు తోట గట్టయ్య, కోంద్ర ఓదేలు రాజ్కుమార్, రాజు, ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డు మెంబర్లు భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

బాలల సంరక్షణ అందరి భాధ్యత

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో మంగళవారం జంగేడులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ వార్డుల బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి వార్డులోని బాలల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బడి మానేసిన పిల్లలు, బాలలపై వేదింపులు, మత్తు పదార్థాలకు బానిసలయ్యే బాలల, పౌష్టికాహార లోపంతో బాధ పడే బాలలు లేని వార్డులుగా ప్రతి వార్డును తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ధార పూలమ్మ, బానోతు రజిత, ఐసీడిఎస్ సూపర్వైజర్ సీత, మొహినోద్దిన్, లింగారావు తదితరులు పాల్గోన్నారు.

ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా లీగల్ సర్వీస్ అధారిటి చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటి, భూతగాదాలకు సంబందించిన కేసులు రాజీ పడదగు కేసులు పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈనెల 11న నిర్వహించే లోక్ అధాలత్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎంఎస్పి విద్యార్థి విభాగం కన్వీనర్గా అనిల్కుమార్

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మహాజన సోషలిస్టు పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్గా అంబాల అనిల్కుమార్ను నియమించినట్లు జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి వెల్లడించారు. సోమవారం పట్టణంలో జిల్లా కో కన్వీనర్ నోముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియామకపు పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, కాల్వ రాజేందర్, దోర్నాల రాజేందర్, మంద తిరుపతి, చంద్రగిరి అశోక్, చిరంజీవి, పవన్, రాకేష్, నాగరాజు, ప్రణయ్, నిఖిల్ తదితరులు పాల్గోన్నారు.

ఐఎఫ్టియు నూతన కార్యవర్గం ఎన్నిక

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్టియు) నూతన కార్యవర్గం ఎన్నికైంది. గోదావరిఖనిలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా టి శ్రీనివాస్, అధ్యక్షులుగా చాంద్పాషా, ఉపాధ్యక్షులుగా ఈదునూరినరేష్, పోతుల కిష్టయ్య, బి అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఐ కృష్ణ, సహాయ కార్యదర్శులుగా సాలింగం మల్లేష్, ఎండి జాఫర్, కొప్పుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తొట్ల రాయమల్లు, చంద్రగిరి శంకర్, కోశాధికారిగా ఎన్షిబాబు, తిరుపతి, పెంటయ్యలు ఎన్నికయ్యారు.

నేతకాని కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

భూపాలపల్లి మండల నేతకాని సంఘం నూతన కమిటీ ఎన్నిక జిల్లా కమిటీ ఆద్వర్యంలో జరిగింది. మండల అద్యక్షుడుగా దుర్గం సాగర్, మహిళా అద్యక్షురాలుగా చల్లూరి శ్రీలత, యూత్ అద్యక్షుడుగా చల్లూరి మహేష్, విద్యార్థి విభాగంకు దుర్గం అంజనేయులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు తిరుపతి, జిల్లా అద్యక్షుడు రాజమౌళి, మహిళ అద్యక్షురాలు దుర్గం రాధ, జిల్లా యూత్ అద్యక్షుడు బౌతు రమేష్ ఆద్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.

ఈనెల 15లోపు పోస్టల్ ఖాతాలు తెరవాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రైతుల ఖాతాలో జమ చేయటం కోసం ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్లో ఈనెల 15లోపు ఖాతాలను తెరవాలని హన్మకొండ డివిజన్ పోస్టల్ సూపరెండెంట్ బానోతు నందా వెల్లడించారు. త్వరలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయటం జరుగుతుందని, ప్రతి రైతు తప్పనిసరిగా ఆధార్ అనుసందానం కలిగిన అకౌంట్ ఉండాలన్నారు. ఇందు కోసం హన్మకొండలో 4600, జనగాంలో 4400, భూపాలపల్లిలో 3200, ములుగులో 1800 మంది రైతులకు అనుసందానిత అకౌంట్ లేనందున నిధి పైసలు పొందలేకపోతున్నారని అన్నారు. వీరి కోసం పోస్ట్ ఆఫీస్లో ఖాతాలను తెరచి నగదును తీసుకునే అవకాశం ఉందన్నారు. ఇందు కోసం ప్రత్యేక కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. రైతులు తమ ఆధార్ను అనుసందానం చేసుకొని ప్రభుత్వం నుండి విడుదల చేసే డబ్బులను పొందాలని సూచించారు.

మినీ మేడారం తిరుగు పండుగ...!!

తాడ్వాయి, ప్రభాతవార్త :

మినీ మేడారం జాతరను పురస్కరించుకుని నాలుగు రోజుల పాటు మేడారంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నేడు బుధవారం సమ్మక్క సారలమ్మ పూజారులు మినీ జాతర తిరుగు పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేడారం కన్నెపెళ్ళి ఆలయాల్లో పూజలు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఆలయాలను శుద్ధి చేసేందుకు అన్ని విధాలుగా పనులు చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలునిర్వహించేందుకు పూజారులు మంగళవారం రోజున సాయంత్రం సమావేశమయ్యారు. అంతేకాకుండా తిరుగుపండుగతో జాతర ముగిసినట్లు అవుతుందని తెలిపారు. వేలాదిమంది భక్తులు మేడారంను సందర్శించి వన దేవతలకు మొక్కులు సమర్పించి చివరి రోజున వెళ్ళారని తెలిపారు. నాలుగు పాటు జరిగిన మినీ మేడారానికి అన్ని శాఖల అధికారులు కూడా సకల సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులంతా బుదవారం రోజున తిరుగుపండుగ చేసేందుకు కార్యక్రమాలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. మళ్ళీ మహాజాతరకే వస్తామని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు ఐటిడిఏ పీవో అంకిత్ జాతర జరిగిన నాలుగు రోజుల పాటు జాతర పరిసరాల్లో పర్యటించి పరిశీలించారన్నారు. అంతేకాకుండా భక్తుల రద్దీ లేకుండా జిల్లా ఎస్పీ గౌస్వాలం ఆదేశాల మేరకు పోలీసు అధికారులు పసరా సీ.ఐ శంకర్ తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ములుగు సీ.ఐ సీసీఎస్ రవీందర్, వీరితో పాటు ఏటూరునాగారం ఏఎస్పీ, కన్నాయిగూడెం, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, పసరా, ములుగు మండలాలకు చెందిన ఎస్సైలు, డివిజన్ స్థాయి అదికారులు కింది స్థాయి సిబ్బంది ఎంతో సేవలు అందించారని, పూజారులు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూజారులు సిద్ధబోయిన అరుణ్కుమార్, సిద్ధబోయిన అనిల్కుమార్, సురేందర్, మునేందర్, కొక్కెర కృష్ణ, కొక్కెర రమేష్, సిద్ధబోయిన స్వామి, బోజారావు, కాక శ్యాంకుమార్, కాక కిరణ్కుమార్, అమృత, బయక్కపేట పూజారులు చండా గోపాల్రావు, చండా రఘుపతి, చండా కళ్యాణ్రాం తదితరులు పాల్గోన్నారు.

ఈసారైనా పోడు పట్టాల మూర్తం కుదిరేనా

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

2018నుండి పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటి మూటలు గానే మిగులుతున్నవి. సాక్షాత్తు సియం నోటి నుండే పోడు సాగులో ఉన్నగిరిజనులకు పట్టాలు ఇస్తామని ఊరిస్తున్నారే తప్ప నేటికి చేతికి వచ్చింది లేదు. అ భూమిపై రైతు బందుతీకున్నది లేదు.2022డిసెంబరులోనే పట్టాలపంపిణీ సియం చేతుల మీదుగానే మానుకోట నుండే ప్రారంబిస్తామని జిల్లామంత్రి సత్యవతి రాథోడ్ మరోమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులతోపాటు యంపిలు ఎమ్మేల్యేలు ప్రతి మీటింగ్‌లో పోడు పట్టాలు ఇస్తామని చెబుతూనే ఉన్నారు.సియం నూతన కలెక్టరేట్ప్రారంభం చేసిన సమయంలోనే పోడు హక్కుపత్రాలు ఇస్తామని మంత్రులు చెప్పిన మాటలకు నిజమేన నమ్మడం, సియం వస్తే హక్కుపత్రాలు వచ్చినట్లేనని గిరిజనులు అనుకుంటే అందుకు బిన్నంగా జరిగింది. సియం జనవరిలో వచ్చి నూతన కలెక్టరేట్ కార్యాలయం ను ప్రారంబించి అనంతరం జరిగిన సభలో ప్రతిపక్షాలను ప్రదానంగా బిజెపిపై విమర్శలు బిఆర్ఎస్ పార్టీ అవసరం తదితరవిషయాలను సభలో ప్రస్తావించిన సియం పోడు పట్టాలు ఎందుకుఇవ్వలేక పోయ్యామో అనే విషయంను కనీసం ప్రస్తావించక పోవడంతో గిరిజనులు అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయం విదితమే .ఇదే సమయంలో సియం స్వయంగా తానే వచ్చిపోడు హక్కుపత్రాలు ఇస్తానని చెప్పిన దానిపై ప్రతిపక్షాలు పోడురైతులను సమీకరించి ప్రభుత్వంపై తేవాల్సినంత ఒత్తిడిని తేలేకపోయ్యాయనే విమర్శలు ఉన్నవి. రాష్ట్రవ్యాప్తంగా పోడు సర్వే 2022 డిసెంబర్‌లోనే పూర్తిఅయ్యింది. అర్హుల జాబితా కూడా అదికారులవద్ద ఉన్నది.పోడు రైతుల భూములకు సంబందించి అర్‌డిఓ ఎఫ్‌డిఓ,డిటిడబ్యూఓలతో ముగ్గురు యంపిటిసిలు,డివిజన్‌స్థాయిలో సర్వేచేసి ఎస్‌డిఎల్‌సి అందజేశారు.అటు తర్వాత కలెక్టర్ ,డిఎఫ్ఓ,డిటిడబ్ల్యూముగ్గురు జడ్‌పిటిసిలతో కూడిన జిల్లాకమిటి డివిజన్ నుండివచ్చిన పోడు భూముల వివరాలకు సంబందించి డిఎల్‌సి కూడా అమోద ముద్రవేసినట్లుతెలిసింది. వారం రోజులక్రితం మంత్రి కలెక్టర్ కార్యాలయంలో పోడు పై సమీక్ష కూడా చేశారు. పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తామని కూడా చెప్పారు .ఎన్నికలు ముందస్తుగా, గాని లేదంటే నవంబరులో జరిగే అవకాశాలు ఉండటంతో ఈసారి తప్పనిసరిగా పోడు పట్టాలు ఇచ్చినతర్వాతనే ఎన్నికలకు రాష్ట్రప్రభుత్వం పోయ్యేఅస్కారం ఉందనేది ఈ ప్రాంత ప్రజలు అబిప్రాయపడుతున్నారు.కాని గత అనేక సంవత్సరాలుగా పోడు భూమిపై ఏలాంటి హక్కులేకుండానే సాగుచేసుకును బతుకు బండిని లాగిస్తున్న గిరిజనులకు ఈసారైనా హక్కుపత్రాలు ఇచ్చే మూర్తంను ప్రకటించి నిజం చెయ్యాలని అదివాసి,లంబాడ ,ఎరుకల జాతి కోరుతున్నది.ప్రభుత్వం పట్టాలు ఇస్తే సరేసరి లేదంటే ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రదానంగా కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహంతో ముందుకు పోతుందో చూడాలి గిరిజనులు మాత్రం పోడు పట్టాల మూర్తం కోసం ఎదురుచూస్తున్నారు.

నేడు మానుకోటకు హాత్ సే హాత్ జోడో యాత్ర

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

పిసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డి ఈనెల 6నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర సమ్మక్క సారలమ్మ దేవతల నుండి ప్రారంబించారు . ఈనెల 8న మానుకోట నియోజకవర్గంలో కొనసాగుతుందని ఈయాత్రలో ప్రజలు అదికసంఖ్యంలో పాల్గోని విజవంతం చెయ్యాలని కేంద్రమాజీమంత్రి పోరిక బలరాంనాయక్,.టిపిసిసి జనరల్ సెక్రటరీ వెన్నం శ్రీకాంత్ రెడ్డి జిల్లా డిసిసి అద్యక్షులు భరత్ చందర్‌రెడ్డి లు కోరారు .మంగళవారం జిల్లాకేంద్రంలోని భరత్ చందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం రాత్రి కేసముద్రం

మండలం పెనుగొండలో రాత్రి అక్కడ బసచేస్తారని బుదవారం ఉదయం 8గంటల 30నిమిషాలకు పాదయాత్ర ప్రారంభమై మద్యాహ్నానం ఈదులపూసపల్లికి చేరుకుటుందనిఅక్కడే బోజన విరామం, 1గంటనుండి 3గంటలవరకు నియోజకవర్గం బూత్ కోఆర్డినేటర్స్ ,మీడియా వారితో చిట్ చాట్ ఉంటుందని తెలిపారు.ఈదులపూసపల్లి నుండి 3గంటలకు బయలు దేరిన పాదయాత్ర జిల్లాకేంద్రంలోని బస్టాండ్ మీదుగా మదర్‌థెరిస్సా అటునుండి అండర్‌బ్రిడ్జీ,

నెహ్రూసెంటర్, ముత్యాలమ్మగుడి వద్ద సాయంత్రం 6గంటలకు సభ ఉంటుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరీ,పెద్దపెల్లి మాజీఎమ్మేల్యే విజయ్‌రమణారావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు నునావత్ రాధ,పిసిసిసభ్యులు దర్శనాయక్,జిల్లానాయకులు గణపురపు అంజయ్య, చక్రధర ఉదయ్‌చందర్,యాదవరెడ్డి,యూత్‌కాంగ్రెస్.,ఎన్ ఎస్‌యుఐ నాయకులు పాల్గోన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో యువకులకు మొండిచెయి

మహబూబాబాద్,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప నిరుద్యోగులకు, విద్యారంగానికి మొండిచెయి చూపించారని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువకులకు ఉద్యగ కల్పన కోసం కెటాయింపులు లేవని అర్హులైన నిరుద్యోగులందరికి నిరుద్యోగభృతి ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి సంవత్సరాలు గడిచినా అమలు చేయలేదని హామీ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖలల్లో ఉన్న ఖాళీల భర్తీకి నిర్లక్ష్యం చూపుతున్నారని విద్యార్యంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు లవన్, గణేష్, ఉదయ్, వంశీ, యుగేందర్, భరత్ ఉన్నారు.

బీజేపీ సమావేశాలను విజయవంతం చేయండి

కురవి,ఫిబ్రవరి07,ప్రభాతవార్త: డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని డోర్నకల్ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించే కార్యకర్తల సమావేశాలకు ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. బూత్‌స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తుందని, తెలంగాణ వ్యతిరేక కార్యకలపాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి బీజేపీ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొణతం పెంటయ్య, మండల ప్రధానకార్యదర్శి నర్సింగం అశోక్, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు మాలోతు వెంకన్న, కోడి రామకృష్ణ, బూత్ అధ్యక్షులు రేషబోయిన కృష్ణ, తంబోజు నాగాచారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శం

మరిపెడ,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో మరిపెడ పరిధిలోని 6,7,8,9,14 వార్డుల్లో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన వారందరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళ అద్దాలు, చుక్కల మందు అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వెంకన్న, వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి, ఉరుగొండ శ్రీనివాస్, అజ్మీర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాక చైర్మన్ శ్రీనివాస్‌కు ఘనసన్మానం

మరిపెడ,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త: ఇటీవల నూతనంగా రాష్ట్ర అగ్రికల్చర్ కో ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ హాకా సంస్థ చైర్మన్‌గా నియమితులైన మచ్చ శ్రీనివాస్‌రావును మరిపెడ మున్సిపాలిటీకి చెందిన ఫర్టిలైజర్ అసోసియెషన్ సభ్యులు, జిల్లా కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు హైద్రాబాద్‌లోని హాకా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన మచ్చ శ్రీనివాస్‌రావుకు హాకా చైర్మన్‌గా నియమించిన కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మానంలో ఫర్టిలైజర్ అసోసియెషన్ సభ్యులు కాలం శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల కృష్ణ, చల్ల హరీష్, ప్రసాద్, అంబరీష, రంగయ్య, వెంకన్న,సీతారాంరెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్యసంఘం నాయకులు ఎన్.నర్సింహారావు, ఎన్.వీరన్న, బి.ప్రసాద్, కె.సురయ్య, బి.గిరిధర్‌గుప్తా, కె.వెంకన్న, ఎన్.వేణు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

కుటుంబంలో భార్యస్థానం గొప్పది

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

ప్రతికుటుంబంలో భార్యస్థానం ఎంతో గొప్పదని కస్తూర్బాగాంధీ విద్యాలయ జిల్లా అధికారి జి.విజయకుమారి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రమణభాయి అంబేద్కర్ 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..భార్యస్థానం ఎంత గొప్పదో రమణభాయి అంబేద్కర్ జీవితం ద్వారా తెలుస్తుందని ఆనాడు ఆమె ప్రొత్సహంతోనే బాబాసాహెబ్ అంబేద్కర్ అనే వజ్రాన్ని ఈ దేశానికి ఇచ్చారని గుర్తుచేశారు. అంభేద్కర్‌లాంటి ప్రపంచ మేధావిలలో ఒకరని మనకే అందించిన మహత్యాగశీలి రమణభాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాద్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు ఎండి.రంజాన్‌అలీ, మురళీధర్‌స్వామి, ఉపాద్యాయులు అనిత, సువర్ణ, కవిత, జ్యోతి, సంధ్య, అజీమ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ నియమాలు వెంటనే రద్దుచేయాలి

మహబూబాబాద్,నెహ్రూసెంటర్, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన అటవీసంరక్షణ నియమాలను వెంటనే రద్దుచేయాలని అఖిలభారత రైతుకులీ సంఘం, అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలను అడవి నుండి ఖాలీ చేయాలని ప్రభుత్వ అధికారులు జారీ చేసిన ఆదేశాలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతంలో అమలవుతున్న 170పిసా చట్టం, అటవీ హక్కుల లాంటి చాట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పోరేట్ శక్తులకు అనుగుణమైన చట్టాలను తీసుకరావడానికి కేంద్రభడ్జెట్‌లో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని వాటిని వెంటనే వెనక్కితీసుకోవాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎస్ కె బాబన్న, గుణగంటి రాజన్న, పైండ్ల యాకయ్య, ఎస్ కె తాజ్‌పాషా, సంద వెంకన్న, జంగిలి సోమనర్సయ్య, కొలిపాక ఐలయ్య, చిల్ల ఉప్పలయ్య, నల్ల సుధాకర్, సొమిరెడ ఉన్నారు.

13న జాతీయ రహదారి దిగ్బదం

మహబూబాబాద్,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ

చేస్తామని చెప్పి నేటికి ఎనిమిది సంవత్సరాలు అయినా అమలు చేయడంలేదని మాదిగ రిజర్వేషన్ పొరాట సమితి రాష్ట్రకార్యదర్శి దుపెల్లి అనిల్‌మాదిగ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఒసి క్లబ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న సంఘ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు తలపెట్టిన హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి దిగ్భందాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్, కందిపాటి బిక్షపతి, దాసరి సంజీవ, తుడుం లక్ష్మయ్య, సంగపొంగు శ్రీనివాస్, గుర్రాల ఉపేందర్, సురుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకుడు బెజ్జంకిని సన్మానించిన దంత వైద్య నిపుణులు

నర్సంపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను ప్రముఖ దంత వైద్య నిపుణులు, నీమ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, డా.ఎం.భరత్‌రెడ్డి శాలువాతో సత్కరించి, డైరి, క్యాలెండర్లు బహూకరించారు. ఈ సందర్భంగా డా.భరత్‌రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా వరంగల్ ఉమ్మడి జిల్లాలలో నర్సంపేట డివిజన్ పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు బాల్య వివాహాల, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాలల సమస్యల పరిష్కారానికి బాలలకు నిరంతరం సేవలు అందిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎలగందుల రాజు

ఖానాపురం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఖానాపురం మండలంలోని రాగంపేటకు చెందిన ఎలగందుల రాజును మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా దొంతి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే. ముస్తాఫాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షునిగా బిక్షం

నర్సింహులపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మున్నూరుకాపు సంఘం నర్సింహులపేట గ్రామశాఖ అధ్యక్షునిగా గౌని బిక్షం ఎన్నికైనట్లు సంఘం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా బొమ్మిశెట్టి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా గౌని ఉపేందర్, మల్లం రాములు, మాణిక్యం, పొన్నం శ్రీకాంత్, పుప్పాల సోమయ్య, తోట కేశవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

నేడి నుండి 3రోజులు జాతర

మంగపేట ఫిబ్రవరి7, ప్రభాతవార్త

మంగపేట మండల పరిధిలో వెలసిన నెమల్లగుట్ట శ్రీసమ్మక్క-సారలమ్మ, నాగులమ్మ జాతరను మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు పూజారి దేవరబాల ప్రభాతవార్తకు తెలిపారు. ఈజాతరకు వచ్చే భక్తులకు కమలాపురం గ్రామానికి చెందిన దాతలు అన్నధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈజాతరను తమ వంశస్తుల నుండి చేస్తున్నారని తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈజాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. అదే విధంగా దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నధాన కార్యక్రమానికి సహకరించిన దాతలు నల్లూరి పద్మారావు, వేమా రవి, కునుకుల రాజిరెడ్డి, నోమిసి నాగేశ్వర్‌రావు వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కంటి సమస్యలను తొలగించేందుకే కంటి వెలుగు : జడ్పిటీసి

నెల్లికుదురు(ఇనుగుర్తి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాదపడ్తున్న ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాల్లో ముఖ్యమైనది ఇదొకటి అని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని నెల్లికుదురు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని చిన్ననాగారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమానికి నెల్లికుదురు పిఎచ్‌సీ డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా జడ్పిటీసి మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రజాసంక్షేమాన్ని కోరి ఏలాంటి ఖర్చులు లేకుండా డాక్టర్లనే అయా గ్రామాలకు పంపించి ప్రభుత్వ ఖర్చుతో కంటి పరీక్షలు నిర్వహిస్తూ, ఉచిత మందులతోపాటు కళ్ళద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయిస్తున్న ప్రజానాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. కంటివెలుగు కార్యక్రమం రెండవ విడుత మండలంలో గత 17రోజులుగా నిర్వహిస్తుండగా, ప్రస్తుతం చిన్ననాగారంలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభించామని, నేడు నెల్లికుదురు మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో ప్రారంబించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో చిన్ననాగారం సర్పంచ్ గాయపు జయపాల రెడ్డి,తొర్రూరు ఏఎంసి వైస్‌చైర్మెన్ విజయ్‌యాదవ్, నాయకులు బండారు శ్రీనివాస్‌రెడ్డి, ఎచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, నాయిని శ్రీనివాస్, కంటివెలుగు డాక్టర్ మహేష్, ఆప్తమాలజీ డాక్టర్ బాష, డిఈఓ స్వాతి,ఎఎన్‌ఎం రోజారాణి, అలివేలు పద్మ, అంగన్ వాడీలు, అశావర్కర్లు తది తరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి : బిజేపి జిల్లా కిసాన్‌సెల్

నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని పార్టీ బలోపేతం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అనే తారతమ్యం లేకుండా వీరసైనికుల్లా పనిచేయాలని బిజేపి జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు బీరవెళ్ళి సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కేంద్రప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకుగాను ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన విచ్చేసి మాట్లాడుతూ. .కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు వెల్కూచి నాగయ్యశాస్త్రి, బిజేపి సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, కిసాన్‌మోర్చా అధ్యక్షులు కొత్త సమ్మిరెడ్డి, గ్రామశాక అధ్యక్షులు దుస్స యాకయ్య, ఎస్టీసెల్ అధ్యక్షులు యుగేందర్, చట్ల సతీష్, సారంగం, చొప్పరి మురళి, మాదిరెడ్డి రాకేష్,గుండ్లపెల్లి రాములు, గొట్టిముక్కల రాంరెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

నెక్కొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి సరంక్షించాలని గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పనికర గ్రామంలో బండారు దనుంజయ్య ప్రేమలత దంపతుల కుమారుడు నితిష్‌కుమార్ జ్ఞాపకార్థం సంవత్సరికాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ పింగిలి విజయమోహన్‌రెడ్డి సమక్షంలో బస్టాండ్ దగ్గర తన తండ్రి చేతుల మీదుగా నేరేడు పండ్ల మొక్క స్మశాన వాటికలో మర్రి మొక్క నాటడం జరిగింది. వన ప్రేమికుడు మాట్లాడుతూ నితీష్‌కుమార్ ఆత్మకు శాంతించాలని చింతిస్తూ మనవ మనుగడకకు కోటి జీవరాశులకు చెట్టేమూలాదారం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈదునూరి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కట్కూరి నరేందర్‌రెడ్డి, చెరువు వెంకటాద్రి, నార్లాపురం ఐలయ్య, గుండగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నోపా క్యాలేండర్ ఆవిష్కరణ

నెల్లికుదురు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెంకటేశ్వర బుక్సు అండ్ జిరాక్సు వేదికగా మంగళవారం నాయి బ్రాహ్మణ సేవాసంఘం(నోపా) క్యాలే ండర్‌ను సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్ సంఘం బాద్యులు మస్కపురి కుమారస్వామి, సుధాకర్, రమేష్,నాగబెల్లి ఉపేందర్‌లతో కలిసి ఆవిష్కరించారు. బ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.250కోట్లు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఆలయ నిర్మాణానికి ఆర్ధిక చైయూత

నర్సింహులపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో నిర్మిస్తున్న ముదిరాజ్‌ల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ కాలుసాని దామోదర్‌రెడ్డి దంపతులు తమవంతు ఆర్ధిక సహాయంగా రూ.25వేలను సంఘం అధ్యక్షులు మంద వెంకన్నకు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మెన్ బొల్లం రమేష్, ఉప సర్పంచ్ కర్ల నాగన్న, సంఘం సభ్యులు రామనర్సయ్య, దాసరోజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి మరోపేరు కన్నతల్లి ఫౌండేషన్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్‌లో కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి చేతలు మీదుగా చలితో బాధపడుతూ రోడ్లపైనే జీవనం కొనసాగిస్తున్న యాచకులకు అనాధలకు బ్లాంకెట్‌లు, బెడ్ షీట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్ బాబు, ఇమ్మడి సుదర్శన్, జన్ను నరేష్, జన్ను ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ధిక సాయం అందించిన శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్

మంగపేట రూరల్, ప్రభాతవార్త:

మంగపేట మండలం వాడగూడెం కాలనీలోని నిరుపేద వృద్ధులు పల్లె బిక్షం నర్సమ్మ దంపతులకు సోమవారం శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు వృద్ధ దంపతులకు ఆర్ధిక సహాయం అందజేశారు. అదేవిధంగా రమణక్కపేట(సిఎస్ఐ) చర్చి కాలనీలో యువతకు వాలీబాల్ నెట్ కొనుగోలుకై నగదును ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చిక్కుల శ్రీకాంత్, సాధనపల్లి వీరయ్య, చిదరగడ్డ వెంకటరమణ, జక్క నర్సింహారావు, బియ్యని శ్రీను, తెల్ల సురేష్, ఎజ్జ రాము, పత్యం సందీప్, చిక్కుల ప్రశాంత్, చిక్కుల శ్రీహరి, చిక్కుల మనోజ్‌కుమార్, కమ్మగాని అరవింద్, పోలి బోయిన రవరాజు, కల్తీ రాంబాబు, కుంజ శ్రవణ్, పిట్ట వెంకటేష్, కట్ట నాగేంద్రబాబు, చిట్యాల రాజశేఖర్, బాలు, శివ, ప్రశాంత్, వీర్ల రమేష్, తోడేటి నవీన్, పూస అరవింద్, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన అధికారులకు వీడ్కోలు

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పని చేస్తూ వేరే మండలాలకు ఇటీవల బదిలీపై వెళ్లిన అధికారులు, నాల్గవ తరగతి ఉద్యోగులకు ఆ కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్ లో నిర్వహించిన కార్యక్ర మంలో బదిలీపై వెళ్లిన వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన విజయలక్ష్మి దంతాలపల్లి, ఎంపిఓ గా విధులు నిర్వహించిన ప్రసాదరావు కేసముద్రం మండలానికి ఇటీవల బదిలీపై వెళ్లారు. అదే విధంగా ఇద్దరు నాల్గవ తరగతి ఉద్యోగులు వీరన్న, కవితలు కూడా ఇక్కడి నుండి వేరే మండలాలకు బదిలీపై వెళ్లారు. కాగా కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ఈ నలుగురికి వీడ్కోలు సన్మాన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు వీరిని పూల మాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఎంపిపి సుజాత

మోతీలాల్, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ప్రస్తుత ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపిఓ చంద్రమోహన్, సూపరిండెంట్ కరణ్‌సింగ్, ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్, కార్యాలయ అధికారులు ఇమాం, జయశ్రీ, నాగ రాజు, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

గూడూరులో టిపిసిసి అధినేత రేవంత్‌రెడ్డి

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

హాత్‌సేహాత్‌జోడో యాత్రలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోకి ప్రవేశించిన టిపిసిసి అధినేత రేవంతర్‌రెడ్డి మంగళవారం రాత్రి 9.30 గంటలకు గూడూరు చేరుకున్నారు. ఆయన కాన్వాయ్ కోసం ఎదురు చూస్తున్న ఈ ప్రాంత కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఆయన బస్టాండ్ సెంటర్‌కు చేరుకోగానే జై కాంగ్రెస్ అని నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. బాణాసంచా పేల్చి హంగామా చేసారు. రేవంత్ తన యా త్రలో భాగంగా మంగళవారం రాత్రి కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో రాత్రి బస చేయాల్సి ఉండగా ములుగు నుండి నేరుగా నర్సంపేట, గూడూరు మీదుగా పెనుగొండ చేరుకున్నారు. మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి మాట్లాడే అవకాశం లేని కారణంగా ఆయనను కలిసేందుకు బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు బస్టాండ్ వద్ద వేచి చూసారు. రాత్రి 9.30 గంటలకు రేవంత్‌రెడ్డి గూడూరుకు చేరుకోగా బస్టాండ్ సెంటర్‌లో కొద్ది సేపు ఆయన కాన్వాయ్‌ని నిలిపారు. ఆ సమయంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు రేవంత్‌తో కరచాలనం చేసేందుకు, మాట్లాడేందుకు ఎగబడ్డారు. తొలుత కారులో నుండి అభివాదం చేసిన రేవంత్‌రెడ్డి నాయకుల కోరికమేరకు కిందకు దిగగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ నాయక్, మండల అధ్యక్షుడు కత్తి స్వామిలతో పాటు పలువురు నాయకులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఆ తర్వాత వెంటనే రేవంత్‌రెడ్డి కాన్వాయ్ పెనుగొండ వైపు వెళ్లింది.

జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి గిరిజన విద్యార్థులు

కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జాతీయ కరాటే పోటీల్లో కొత్తగూడ మండల కేంద్రంలోని స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న సాయితేజ, శ్రీనవ్య, సౌమ్య, నందిని, వర్షిత, కవిత, శ్రీమానస,జననీ, రుచిత, హర్షిత, హిందుజ,సుప్రియ,నవ్య,సంధ్యా,శ్రావని,అవంతిక విద్యార్థినిలు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజమ్మ తెలిపారు.మంగళవారం విద్యార్థినిలకు మెమోంటోలు అందచేసి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలకు పట్టుదల.కృషి ఉండాలని సూచించారు. అప్పుడే విద్యార్థినీలు దృడ సంకల్పంతో వుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫర్ ఆఫీసర్ భాగ్య,కరాటే కోచ్‌గా నిర్వహించిన సంజీవ, పాఠశాల ఉధ్యాయులు పాల్గొన్నారు.

చక్రధర్‌గౌడ్‌పై రాజకీయ కుట్రలు మానుకోవాలి

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

సమాజిక కార్యకర్తగా ఎదుగుతున్న సిద్దిపేట గౌడజాతి ముద్దుబిడ్డ, వ్యాపారవేత్త చక్రధర్‌గౌడ్‌పై జరుగుతున్న రాజకీయ కు ట్రలను మానుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ అన్నారు. సాధారణ పేద కుటుంబంలో పుట్టి స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో సమాజిక సేవాకార్యక్రమాలు చేపడుతున్న శ్రీధర్‌గౌడ్ ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేని రాజకీయ శక్తులు ఆయనపై అక్రమ కేసులు బనాయించి పోలీసులతో అరెస్టులు చేయించడంలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శ్రీధర్‌గౌడ్ అరెస్టును తమ సంఘం నుండి తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఆయనను బేషరతుగా విడుదల చేయాలని, లేకుంటే గౌడజాతి రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్దంగా ఉందని యాదగిరిగౌడ్ అన్నారు.

ఎంజీఎంలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి

కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కొత్తగూడ మండలంలోని రాంపూర్ గ్రామపంచాయితీలోని జంగవాని గూడెం గ్రామానికి చెందిన పులుసం కవితవెంకన్నలకు జన్మించిన చిన్నారి కూతురు మహాన్విత(3)సంవత్సరాలు రెండు సంవత్సరాలు నిండి 3వ ఏటా అడుగుపెట్టింది ప్రతిరోజు ఆటలాడుకంటూ అల్లారుముద్దుగా తిరుగుతున్నమహాన్విత తేది 6 సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వాంతులు కాగా జ్వరం రావడంతో వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు చికిత్సపొందుతూ మృతి చెందిందని తల్లిదండ్రులు తెలిపారు.పాపా మరణవార్త తెలియగానే రాంపూర్ గ్రామస్తులు వారి బంధువులు కన్నీటి పర్యాయమయ్యారు.

గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు ఆర్థికసాయం

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఇటీవల ఇల్లందు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్సంపేటకు చెందిన నలుగురు ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు గూడూరు ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయమందించారు. ఈమేరకు మంగళవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలను, ప్రమాదంలో గాయపడి చికిత్స పొందిన అనంతరం ఇంటికి చేరుకున్న మరో ఫోటోగ్రాఫర్ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.25వేలను వారికి ఈ సందర్భంగా అందజేసారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు మండల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు చెన్నబోయిన లక్ష్మణ్, అజ్మీర వెంకట్, కోశాధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

గిరిజన జర్నలిస్టులపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాలలో పని చేస్తున్న గిరిజన జర్నలిస్టులపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, వాస్తవాలను వార్తలుగా సేకరించే సందర్భంగా గిరిజన జర్నలిస్టుల జోలికి వస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. గూడూరులో మంగళవారం జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్యాయాలను ఎత్తిచూపే క్రమంలో గిరిజన జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడేలా కొందరు పనిగట్టుకొని ప్రేరేపిస్తూ సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. గిరిజన జర్నలిస్టులను అవమాన పరచాలని చూసేవారు తమ చర్యలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో బోడ రాజు, భూక్య నర్సింహ, భూక్య మోహన్, బానోతు నర్సింహ, భూక్య మంగీలాల్, ఈసం సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మచ్చర్లలో రమాబాయి అంబేడ్కర్ జయంతి

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

మండలంలోని మచ్చర్ల పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ సతీమణి మాత రమాబాయి అంబేడ్కర్ 117వ జయంతిని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కొరకు, అంబేడ్కర్ కొరకు రమాబాయి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రజిత, వెంకన్న, వసంత, బాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం గ్రామానికి చెందిన ఏదునూరి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను స్థానిక బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యంతో పాటు నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణారెడ్డి, చీదురు వెంకన్న, ఎండి రహీం, వేణుమాధవరెడ్డి, తండ శ్రీహరి, కటార్‌సింగ్, బోడ ఎల్లయ్య, రాములు, అశోక్, శ్రీనివాస్, హరీష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఈనెల 8న మోటారు వాహనాల బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసి కార్యాలయంలో ఉంచిన ఒక కారు, రెండు ఆటోలు, ఒక గూడ్స్ వాహనం, మూడు ద్విచక్రవాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఆరోజు స్వయంగా ఎక్సైజ్ కార్యాలయం వద్దకు రావాలని సిఐ కోరారు.

పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

-మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతరకు ఏర్పాట్లు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి, ఫిబ్రవరి7

ప్రభాతవార్త :

పురాతన ఆలయాల సంస్కృతి చాలా గొప్పదని పెండింగ్‌లో ఉన్న జాతర పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో మాంగళ్య గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లయాలకు పూర్వ వైభోగం తీసుకరావడానికి సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని అందులో భాగంగానే పాలకుర్తిలోని శ్రీసోమనాథ ఆలయ అభివృద్ధి పనులు, ఎస్‌ఎంటి పనులు, వల్మిడి, బమ్మెరపోతన ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని అధిక నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. ఈనెల 12న ప్రారంభమయ్యే జాతర 16వ తేదీవరకు కొనసాగుతుందని శ్రీశ్రీశ్రీ చండికా అమ్మవారి ప్రతిష్ఠాపన, 17నుంచి 21వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్ అలంకరణ, తాగునీరు మరుగు దొడ్లు, వచ్చేభక్తులకు క్యూలైన్లు, కొండపైకి రహదారి విస్తరణ, భోజన వసతి తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు జిల్లా నలుమూలల నుంచి జాతరకు వేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ శ్రీసోమేశ్వరాలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు, ఇప్పటికే పలుమార్లు అధికారులతో సమీక్షలు, సమావేశాలు క్షేత్రస్థాయి పనుల పరిశీలన చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మంత్రి, జిల్లా కలెక్టర్ అధికారులతో ఆలయ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆలయ ఈవో రజనీకుమారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్నివిభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

రవి కుమార్‌ను అభినందించిన ములుగు కలెక్టర్

పుస్తకాలను మించిన సంపద ఎక్కడ లేదు

హగ్ ఏ బుక్ ఛాలెంజ్ వినూత్నమైన ఆలోచన

ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

పుస్తకాల అవశ్యకతను తెలియజేస్తూ, మారుమూల పల్లెల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్న మాడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ అభినందనీయుడని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో కాసుల రవికుమార్ ప్రారంభించిన హగ్ ఏ బుక్ ఛాలెంజ్ పోస్టర్‌ని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాన్ని హత్తుకున్న వారు, జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు. హగ్ బుక్ కాన్సెప్ట్ ఎంతో విభిన్నమైనదని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూనే ఆ ంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో గ్రంథాలయాలు స్థాపించడం గొప్ప విషయమని తెలిపారు. తనకున్న సెలవు దినాల్లో మొబైల్ గ్రంథాలయం ఏర్పాటు చేసుకొని ఊరూర తిరుగడం ఆయన సేవాగుణానికి అద్దం పడుతుందని అన్నారు. ఈ కార క్రమంలో ఉపాధ్యాయులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ జైలుకుపోతే షర్మిలకు అవకాశం వస్తుంది

-వైఎస్ఆర్ కుటుంబం తెలంగాణ వ్యతిరేకులు

-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ వ్యతిరేకులని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విమర్శించారు. మంగళవారం డివిజన కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావు అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఈబడ్జెట్ సంక్షేమ బడ్జెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదని, లక్షకోట్లు సంక్షేమానికి కేటాయించడం దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టలేదని పేర్కొన్నారు. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిళ బడ్జెట్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. వైఎస్ కుటుంబం మొదటి నుంచి తెలంగాణ వ్యతిరేకమన్నారు. సమైక్యాంధ్ర మా నినాదం అని ఊరూర తిరిగిన వ్యక్తి షర్మిళ అని నిజంగా ఆమెకు ఆంధ్రాలో రాజకీయంగా అన్యాయం జరిగిందని తెలిపారు. జగన్ సీబీఐ కేసులో జైలులో ఉన్నప్పుడు షర్మిళ, విజయమ్మలు పాదయాత్రలు చేసి జగన్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. జగన్ వీళ్లకు రాజకీయంగా అన్యాయం చేశారని అందుకే షర్మిళ వెంటనే ఆంధ్రకు వెళ్లి అక్కడి ప్రజలకు మొరపెట్టుకోవాలని సూచించారు. రేపోమాపో జగన్ జైలుకు పోతే షర్మిళకు అవకాశం వస్తుందన్నారు. అనవసరంగా ఆమె తెలంగాణలో తిరిగి ఆమె సమయాన్ని, శక్తిని వృధా చేసుకోవద్దని హితవుపలికారు. సమావేశంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, పోగుల సారంగపాణి, లింగారెడ్డి, అనుమాల మల్లేశం, రాజాక్‌యాదవ్, మారజోడు రాంబాబు, బూర్ల శంకర్, సుధాకర్‌బాబు, కోతిరాములు, జీడిప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన అడీషనల్ కలెక్టర్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అడీషనల్ కలెక్టర్ అశ్వినితానాజీ మంగళవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ ముందుగా చెన్నారావుపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అలాగే చెరువుకొమ్ముతండా గ్రామంలోని పాఠశాల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్‌ఎంలు బాధ్యతగా తీసుకొని పనులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పనుల్లో నాణ్యత లోపించకూడదన్నారు. ప్రభుత్వం మన ఊరు మనబడిపై ప్రత్యేక దృష్టి పెట్టినందున మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్ణయించిన గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, ఎస్ఎంసి చైర్మన్ చిరుతం రాజు, కుసుమ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిందే రామోజీకి పితృవియోగం

కొడకండ్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

మండలంలోని రామవరం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ తండ్రి సిందె సత్తాజీ(93) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారరు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడినడ, మార్కెట్ చైర్మన్ పేరం రాము, మండల రైతుబంధు అధ్యక్షులు అందెయాకన్న, ఎంపీఈప ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తమ్మ, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్యశర్మ, గాంధీనాయక్, తదితరులు హాజరై పరామర్శించారు. అలాగే మండలంలోని చెరువుముందు తండా గ్రామ కోఆప్షన్ సభ్యుడు ధరావత్ సర్వన్ తండ్రి ధరావత్ పాండ్య మరణించగా మంత్రి దయాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

రఘునాథపల్లి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త :

కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, లింగాల సుభాష్‌చంద్ర రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఇటీవల లింగాల జగదీష్‌చంద్రరెడ్డి తల్లి సుశీలదేవి మృతిచెందిన విషయం తెలిసి ఇబ్రహీంపురం గ్రామ సమీపంలోగల వ్యవసాయ క్షేత్రంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ మారజోడురాంబాబు, లోనెశ్రావణ్, చెంచురమేష్‌రెడ్డి, మహేందర్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.